


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 54 | సోమవారం 23 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## మూసీ ప్రాజెక్ట్ పేరుతో రియల్ ఎస్టేట్ రాజకీయాలు చేస్తున్నారు:



## జగన్‌కు లోకేశ్ ఘాటు కౌంటర్..



2లో

పెట్టుబడుల వాతావరణాన్ని దెబ్బతీసింది జగనేనన్న లోకేశ్

గతంలో జగన్ తీసుకున్న నిర్ణయాలను ఏకరువు పెట్టిన లోకేశ్

కపట ప్రేమతో ఇప్పుడు నీతులు చెబుతున్నారంటూ తీవ్ర విమర్శ

ఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. పెట్టుబడుల వాతావరణాన్ని దెబ్బతీసిన జగన్ ఇప్పుడు దేశ ప్రతిష్ఠ గురించి మాట్లాడటం కపట ప్రేమను ప్రదర్శించడమేనని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఢిల్లీ ఏఐ సదస్సులో జరిగిన నిరసన దేశానికి తలవంపులు తెచ్చిందని, రాజకీయ విబేధాలున్నా ప్రపంచ వేదికపై దేశ గౌరవాన్ని కించపరచవద్దని జగన్ వ్యాఖ్యానించారు.



ఏపీలో భారత్‌నెట్ విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం

ప్రాజెక్టు అమలుకు రూ. 2,432 కోట్లు విడుదల చేయనున్న కేంద్రం

సుమారు 5 లక్షల గ్రామీణ గృహాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్లు

రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు

ఏపీ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పనులు

2లో

# ఏపీలో భారత్‌నెట్ విస్తరణ...

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక ఒప్పందం

## పాక్ లో ఉగ్రదాడి... 16 మంది మృతి



పాక్‌లో సైనిక కాన్వాయ్‌పై ఆత్మాహుతి దాడి

ఈ దాడిలో లెఫ్టినెంట్ కల్నల్ సహా ఇద్దరు సైనికులు మృతి

భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు హతం

## యూత్ కాంగ్రెస్ షర్ట్ లెస్ నిరసనపై తీవ్రస్థాయిలో స్పందించిన ప్రధాని మోదీ



ఏఐ సదస్సులో కాంగ్రెస్ నగ్న రాజకీయాలు చేసిందన్న ప్రధాని

కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసిందని విమర్శ


విదేశీ అతిథుల ముందు దేశం పరువు తీశారని ఫైర్

కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమి భాగస్వాములకు మోదీ ధన్యవాదాలు

2లో

## కల్తీ నెయ్యిపై శాసనసభలో చర్చకు ఏపీ ప్రభుత్వం సిద్ధం..!?

ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని శాసనసభలో (ఝూ ాూంంవఎఎశ్రీఎ) చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (ఝూ +శీజవతీఅఎవత్) ఆలోచిస్తోంది. ఇప్పటికే బడ్జెట్‌పై చర్చ ముగిసిన నేపథ్యంలో.. ఈ వివాదాన్ని అధికారికంగా సభలో ప్రస్తావించి పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేయాలని ఏపీ సర్కార్ భావిస్తోంది. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. కల్తీ నెయ్యి వ్యవహారం వెనుక ఉన్న పరిస్థితులు, జగన్ మోహన్ రెడ్డి హయాంలో



2లో



# జనారణ్యంలోకి టాప్ లీడర్లు..

2లో

## మావోయిస్టు ఉద్యమం ముగిసినట్లే (నా)?

ప్రజల కోసమే అన్నలు పేరుతో సాగిన మావోయిస్టుల సాయుధ పోరాటం ఇక ముగిసినట్లేనా? దేశంలో ఇక మీదట అడవుల్లో అన్నల కార్యకలపాలు కనిపించవా? ఆరు దశాబ్ధాలుగా కొనసాగిన మావోయిస్టు ఉద్యమం చివరిదశకు చేరిందా? అంటే ప్రస్తుత పరిణామాలు అవుననే చెప్తున్నాయి. ఇప్పటికే అనేకమంది అగ్రనేతలు ఎన్ కౌంటర్లలో మృతి చెందగా కేంద్ర కమిటీలో కీలకంగా ఉన్న నేతలు పలువురు ఇటీవల లొంగుబాట పట్టడంతో మావోయిస్టు ఉద్యమం ఇక ముగిసిన గతమేనన్న సంకేతాలు ఇస్తోంది. ఒకవైపు "2026 మార్చి31 నాటికి నక్సల్ ఉద్యమాన్ని లేకుండా చేస్తాం. వారి కథ ముగించేస్తాం' అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో అక్షరాల నిజమయ్యేలా కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నెల రోజుల ముందుగానే మావోయిస్టు ఉద్యమం పతనవస్థకు చేరుకుందన్న ప్రచారం సాగుతోంది. దానికి కారణం ప్రస్తుతం మావోయిస్టు అగ్రనేతగా పిలవబడుతున్న దేవ్ జీ లొంగుబాటు.

## బీజేపీకి కొత్త అర్థం చెప్పిన షర్మిల...

**చంద్రబాబు, జగన్ పై తీవ్ర విమర్శలు**



చంద్రబాబు, జగన్‌లు బీజేపీకి బానిసలుగా మారారని షర్మిల విమర్శ

మోదీ చైనా రోబోను ప్రదర్శించినప్పుడు వీరి నోళ్లు పెగల్లేదని ఎద్దేవా

చంద్రబాబుది అధికారిక పొత్తు కాగా, జగన్‌ది బీజేపీతో అక్రమ పొత్తు అని ఆరోపణ

రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్ అంటూ కొత్త నిర్వచనం

రైతుల కోసం కాంగ్రెస్ నిరసన చేస్తుంటే ఉగ్రకోణం అంటారా అని ఫైర్

2లో

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సీఎం చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారిద్దరూ ప్రధాని నరేంద్ర మోదీకి ప్రచారకర్తలుగా, బీజేపీ ఎదుట బానిసలుగా మారారని, స్వప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టే తోలుబొమ్మలని ఆమె తీవ్రంగా విమర్శించారు.

## రజకుల అభ్యున్నతికి రూ.100 కోట్లు..

**మంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలు:** భారీగా నిధుల కేటాయింపు: రజకుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందని మంత్రి ప్రకటించారు.

**ఆర్థిక చేయూత:** త్వరలోనే రజక వృత్తిదారులకు దోబీ



## హార్వర్డ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం



2లో

ఏఐ పాలసీ సింపోజియంలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి

తెలంగాణ ఏఐ సిటీ విజన్‌కు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు

ఏఐ మౌలిక వసతులపై మాట్లాడనున్న రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ నుంచి అరుదైన ఆహ్వానం అందింది. మార్చి 27న జరగనున్న 'ఏఐ పాలసీ సింపోజియం'లో ప్రసంగించాల్సిందిగా ఆహ్వానించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.



## ట్రంప్ రిసార్ట్ లో తుపాకీతో ఆగంతుకుడి కలకలం..

2లో

ట్రంప్ ఫ్లోరిడా రిసార్ట్ లోకి చొరబడిన ఆగంతకుడు - షాట్‌గన్‌తో దాడికి యత్నించిన వైనం

సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ల కాల్పుల్లో వ్యక్తి మృతి - ఘటన సమయంలో వైట్‌హౌస్‌లో ఉన్న ట్రంప్

# ఏపీలో భారత్‌నెట్ విస్తరణ...

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ సేవలను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక ముందడుగు వేశాయి. అమెండెడ్ భారత్‌నెట్ ప్రాజెక్ట్ (ఏబీఎన్‌పీ)ను రాష్ట్రంలో సమర్థంగా అమలు చేసేందుకు ఇరు ప్రభుత్వాల మధ్య ఒక ముఖ్యమైన సహకార ఒప్పందం (ఓపీఏ) కుదిరింది. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ప్రాజెక్టు కింద రాష్ట్రానికి రూ. 2,432 కోట్ల నిధులను కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సుమారు 5 లక్షల కుటుంబాలకు ఫైబర్ కనెక్షన్ల ద్వారా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలను అందించడం. దీని అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఏపీబీఐఎల్) పేరుతో ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ)ను ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను డిజిటల్ భారత్ నిధి, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా సమకూర్చనున్నాయి. కేంద్రం తరఫున డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 13,426 గ్రామ పంచాయతీల్లో నెట్‌వర్క్‌ను విస్తరించనున్నారు. ఇందులో భాగంగా, ఇప్పటికే ఫేజ్-I కింద ఉన్న 1,692 పంచాయతీల్లోని నెట్‌వర్క్‌ను ఆధునీకరిస్తారు. అలాగే, ఫేజ్-II కింద 11,254 గ్రామాల్లో డిజిటల్ కనెక్టివిటీ పనులను పూర్తి చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కూడా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించనున్నారు. వీటికి అదనంగా, స్థానిక అవసరాలు, డిమాండ్‌ను బట్టి 3,942 గ్రామాల్లో లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటారు. ప్రాజెక్టు సజావుగా సాగేందుకు అవసరమైన రైట్ ఆఫ్ వే అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, క్షేత్రస్థాయిలో సమన్వయం వంటి బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. గ్రామాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడం ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈ-గవర్నెన్స్ సేవలు మరింత పటిష్టంగా ప్రజలకు అందుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఒప్పందం గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ విప్లవానికి బాటలు వేస్తుందని, సమ్మిళిత అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# జనారణ్యంలోకి టాప్ లీడర్లు..

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ మావోయిస్టులకు తీరని నష్టాన్నే మిగిల్చిందని చెప్పచ్చు. కగార్ లో చలపతి, కేశవరావు, హిడ్మా ఇలా అనేక మంది అగ్రనేతలు మృత్యువాత పడ్డారు. ఈ తరుణంలో కేంద్ర కమిటీకి చెందిన మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న వంటి అగ్రనేతలు లొంగిపోయారు. తాజాగా పార్టీ కేంద్ర కార్యదర్శిగా చెబుతున్న దేవ్ జీ అలీయాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి లొంగిపోవడంతో ఇక మావోయిస్టు శకం ముగిసినట్లేనని చెబుతున్నారు. మావోయిస్టు పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరైన అగ్రనేత గణపతి వృద్ధాప్యంతో విదేశాల్లో తలదాచుకున్నారని, మరో నేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ఆచూకీ మాత్రం తెలియడం లేదని పోలీసులు అంటున్నారు. దాదాపు ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న మావోయిస్టు తుపాకీ పోరాటం ఈ ఏడాదితో చివరిదశకు చేరుకున్నట్లే. వరుస ఎన్‌కౌంటర్లు, కీలక నేతల లొంగుబాట్లు, పలువురు అగ్రనేతల అనారోగ్య సమస్యలతో మావోయిస్టు పార్టీ తన ప్రభావాన్ని కోల్పోతూ వచ్చింది. ఒకప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో బలంగా ఉన్న పీపుల్స్ వార్ ఉద్యమం వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో బలహీన పడుతూ వచ్చింది. ఆ తర్వాత ఏవోబీ కి మాత్రమే పరిమితమైన మావోయిస్టులు బహిరంగంగా జనంలోకి వచ్చి కార్యకలపాలు చేసే పరిస్థితి లేకుండా పోయింది. అడపాదడపా కార్యక్రమాలు నిర్వహించడం తప్ప పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించే స్థితిలో మావోయిస్టులు లేరు. దీంతో వారంతా కేవలం అడవులకే పరిమితమయ్యారు. ఇక అగ్రనేతలంతా 50 ఏండ్లు దాటిన వారే కావడం, అనారోగ్యాలతో బాధపడుతుండటం, యువత నక్సల్స్ ఉద్యమంలోకి వెళ్లడానికి ఆసక్తి చూపకపోవడంతో పార్టీ మరింత దెబ్బతింది. బయటనుంచి కూడా వారికి సరైన సహకారం అందే పరిస్థితి లేదు. బయట ఉన్న కవర్ సంఘాలు, ప్రజాసంఘాల నేతలు నేరుగా మావోయిస్టులను కలిసి చర్చించే పరిస్థితి లేకపోవడంతో కమ్యూనికేషన్ పూర్తిగా దెబ్బతింది. ఒకప్పుడు సమస్య వస్తే అన్నలు పరిష్కరిస్తారనే నమ్మకం పేదలకు ఉండేది. ప్రభుత్వాలు, పోలీసులు చేయలేని పని వారు చేస్తారన్న విశ్వాసం ఉండేది. దాంతో ప్రజలు అన్నలను ఆదరించారు. పోలీస్ స్టేషన్ లో జరగని న్యాయం తుపాకీ నీడన జరుగుతుందన్న నమ్మకంతో ప్రజలు అన్నలను ఆశ్రయించేవారు. ప్రజలకు అన్యాయం జరిగినపుడు ప్రజాకోర్టు పేరుతో అన్నలు ఇచ్చే సత్వర తీర్పు ప్రజలకు వారిమీద మరింత విశ్వాసాన్ని పెంచింది. అయితేరానురాను నిర్భంధం పెరగడంతో ప్రజలకు, అన్నలకు మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. అలాగే పోలీస్ వ్యవస్థలో కూడా గతంతో పోలిస్తే మార్పు వచ్చింది. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిండంతో పాటు ప్రజలకు న్యాయం చేయడానికి అవకాశం ఉండటంతో వారు పోలీస్ స్టేషన్‌ల గడప తొక్కడానికి మార్గం సుగమమైంది. దీంతో అన్నలపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా పోయింది. ఆరుపదుల మావోయిస్టు ఉద్యమంలో సాధించిన విజయాలు పక్కన పెడితే.. ఆత్మరక్షణ కోసం అడవుల్లో దాక్కోవడం తప్ప ప్రజల్లోకి వచ్చి ఉద్యమాలు నిర్మించే పరిస్థితి మావోయిస్టులకు లేకుండా పోయింది. మావోయిస్టులు కూడా తుపాకి గొట్టం ద్వారా విప్లవాన్ని సాధిస్తామని చెప్పడం, వర్గ శత్రు నిర్మూలన తప్ప నిర్మాణాత్మక కార్యకలపాలు చేపట్టే పరిస్థితిలో లేకపోవడంతో వారికి ఆధరణ తగ్గతూ వచ్చింది. భారతదేశం వంటి ప్రజాస్వామ్య దేశంలో ఓటింగ్ ప్రక్రియద్వారా తమకు నచ్చిన నేతలను ఎన్నుకుంటున్న ప్రస్తుత తరుణంలో తుపాకిన్యాయం మీద ప్రజలకు రోజురోజుకు విశ్వాసం సన్నగిల్లుతూ వచ్చింది. ఒకప్పుడు ప్రజలు, ప్రభుత్వం, అన్నల మధ్య సాగిన పోరాటం ఇపుడు కేవలం పోలీసులు, నక్సల్స్ అనే స్థితికి చేరుకుంది. కేవలం భద్రతాదళాలతో పోరాడటం తప్ప ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే పరిస్థితి మావోయిస్టులకు లేకుండా పోయింది. ఇది వారికి ప్రజలను దూరం చేసిందనే చెప్పాలి. అగ్రకులాలు, జమీందారులు, దొరలు, భూస్వాముల వంటి బడా బాబుల చేతుల్లో అన్యాయానికి గురవుతున్న పీడిత, తాడిత, బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాడడానికి ఆయుధం ఒక్కటే మార్గమని నమ్మిన నాటి విద్యావంతులైన యువకులు ఎందరో అన్నల బాట పట్టారు. ఉస్మానియ యూనివర్శిటీ, కాకతీయ మెడికల్ కాలేజీ, వరంగల్ రీజనల్ ఇంజినీరింగ్ కాలేజీ (ఆర్ఈసీ) వంటి విద్యాసంస్థల్లో ఉన్నత చదువులు చదివినా, చదువుకుంటున్న ఎందరో అడవిబాట పట్టారు. ఆయుధాలు చేత పట్టారు. అయితే నేడు ఆ పరిస్థితి లేదు. ఉన్నత చదువులు, ఉద్యోగాలు ,విదేశాలు, ఉన్నత జీవితం అనేది నేటి యువత కాన్సెప్ట్. అంతేకాదు పారిశ్రామికీకరణ. గ్లోబలైజేషన్ పుణ్యమా అని ఉద్యోగ అవకాశాలు పెరిగాయి, ప్రభుత్వ రంగ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలువుతున్నాయి. దీంతో బడుగు, బలహీన, అగ్ర అనే తేడా లేకుండా అందరికీ ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయి. దీంతో మావోయిస్టుల్లోకి రిక్రూట్ మెంట్లు పూర్తిగా ఆగిపోయాయి. ఇక బయటి ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా పెరిగింది. కంప్యూటర్లు, మొబైల్ పోన్లు, డ్రోన్లు, రోబోలు, డిజిటల్ టెక్నాలజీ ఎంతో వృద్ధి చెందింది.. ఈ టెక్నాలజీని మావోయిస్టులు ప్రస్తుత ఉద్యమానికి అన్వయించుకోలేకపోయారు. దీంతో వారికి అర్బన్ ప్రాంతంలో ఉన్న సానుభూతిపరులు, ప్రజాసంఘాల నుంచి సమాచారం సేకరించడం కష్టసాధ్యమైంది. మొబైల్ వంటి సాధనాలు వారి ఉనికిని పసిగట్టడానికి సులువైన మార్గాలుగా మారాయి. డ్రోన్లు, తేలికపాటి విమనాలు అడవుల్లో వారి స్థావరాలను టార్గెట్ చేయడానికి ఈజీగామారాయి. నోట్ల మార్పిడి మావోయిస్టులను కోలుకోలేని దెబ్బ తీసింది. పార్టీ వద్ద పోగైన కోట్లాది రూపాయాలను మార్పిడి చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ఆధునిక ఆయుధాలు కొనలేని పరిస్థితి నెలకొంది. దీంతో భద్రతా దళాలతో పోరాడే సమయంలో వారికి సంప్రదాయ ఆయుధాలు తప్ప మరోమార్గం లేకుండాపోయింది. మావోయిస్టుల వద్ద పేరుకుపోయిన సుమారు 20 నుంచి 50 కోట్ల రూపాయల పాత నోట్లు మార్పిడి చేసుకునే అవకాశం వారికి చిక్కలేదు. కొంత ధనాన్ని మావోయిస్టు పార్టీ సానుభూతిపరుల ద్వారా మార్చుకున్నప్పటికీ అది పార్టీ కార్యకలపాలకు ఏమాత్రం సరిపోలేదు.అంతేకాక కొంతమంది సానుభూతి పరులు, ప్రజాసంఘాల నేతలు నోట్ల మార్పిడి కోసం తీసుకున్న డబ్బులను పార్టీకి తిరిగి చెల్లించలేదని ఇటీవల మావోయిస్టు పార్టీ అగ్రనేత ఒకరు చెప్పడం గమనార్హం. ఇలా ఆర్థికంగా కూడా మావోయిస్టులు తీవ్రంగా నష్టపోయారు. ఇక చివరిగా మావోయిస్టు ఉద్యమం ప్రజాఉద్యమంగా మార్పు చెందాల్సిన సమయంలో ఆ దిశలో అడుగులు వేయలేకపోయిందనే చెప్పాలి. దండకారణ్యంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కొంతమేర ప్రజలకు ఉపకరించే పనులు కొద్దో గొప్పో చేసినప్పటికీ అక్కడి ప్రజలు సైతం నేడు అభివృద్ధిని కోరుకుంటున్నారు. ఏండ్ల తరబడి విద్యుత్, రోడ్లు, విద్య, తాగునీరు, వాహన సౌకర్యం వంటి కనీస వసతులను చూడలేని ఆదివాసీలు ఇపుడిపుడే ఆధునికతవైపు అడుగులు వేస్తున్నారు.

వారు అన్నలకంటే అత్యావసరాల వైపే మొగ్గు చూపుతున్నారనేది ఇటీవల పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఈ తరుణంలో అడవుల్లో అన్నలకు కనీస మద్దతు లభించే అవకాశాలు అంతంత మాత్రమే. ఈ తరుణంలో అగ్రనేతలకు లొంగుబాటు తప్ప మరో మార్గం లేదనే చెప్పాలి. లొంగిపోయిన నాయకులు బాహ్య ప్రపంచంలో ప్రజలతో మమేకమై ప్రజా ఉద్యమాలు నిర్మిస్తారా? లేక ప్రభుత్వం చూపే ఉపాధి అవకాశాలను వినియోగించుకుని ఉద్యమాలకు చరమగీతం పాడుతారా అనేది పక్కన పెడితే ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే మావోయిస్టు సాయుధ పోరాటానికి చివరి అంకమే అన్నది మాత్రం నూటికి నూరుపాళ్లు నిజమే అన్నది అక్షర సత్యం.

## హార్వర్డ్ నుంచి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం

హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లోని బిజినెస్ అండ్ గవర్నమెంట్ ప్రోగ్రామ్, ఏఐ అండ్ టెక్ పాలసీ కాకస్ సంయుక్తంగా ఈ సింపోజియంను నిర్వహిస్తున్నాయి. 'ఏఐ యాజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ కంప్యూట్ పవర్: ఇంపాక్ట్ ఆన్ లివబిలిటీ & వర్క్‌ఫోర్స్' అనే అంశంపై జరిగే ప్యానెల్ చర్చలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. డేటా సెంటర్లు, ఇంధన వ్యవస్థలు, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం, బాధ్యతాయుతమైన ఏఐ విస్తరణకు అవసరమైన నైపుణ్యాల కల్పన వంటి అంశాలపై ఈ సెషన్‌లో చర్చిస్తారు. భారత్ ఫ్యూచర్ సిటీ చొరవలో భాగంగా తెలంగాణలో 'ఏఐ సిటీ' నిర్మించాలన్న ప్రభుత్వ దార్శనికత, నాయకత్వానికి ఈ ఆహ్వానం ఒక గుర్తింపు అని సీఎంఓ పేర్కొంది. ఏఐ పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహించడంలో భూ కేటాయింపులు, విద్యుత్ మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల భాగస్వామ్యం వంటి అంశాల్లో రేవంత్ రెడ్డి పాలనా అనుభవం ప్రపంచ విధాన రూపకర్తలకు, పారిశ్రామికవేత్తలకు ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల ఆధారిత అభివృద్ధిలో తెలంగాణ నాయకత్వానికి పెరుగుతున్న అంతర్జాతీయ గుర్తింపునకు ఈ ఆహ్వానం నిదర్శనమని చెప్పవచ్చు. ఇటీవల ముఖ్యమంత్రి అమెరికాలో పర్యటించినప్పుడు ఈ సింపోజియం నిర్వాహకులు ఆయనతో సమావేశమై ఈ కార్యక్రమం గురించి చర్చించారు.

## ట్రంప్ రిసార్ట్ లో తుపాకీతో ఆగంతుకుడి కలకలం...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యాజమాన్యంలోని ఫ్లోరిడా రిసార్ట్ లో తీవ్ర కలకలం రేగింది. పామ్ బీచ్‌లోని ప్రఖ్యాత మార్-ఎ-లాగో ఎస్టేట్‌లోకి షాట్‌గన్, ఇంధనం క్యాన్‌తో చొరబడేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపారు. ఈ ఘటన గత అర్ధరాత్రి దాటిన తర్వాత 1:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, మార్-ఎ-లాగో రిసార్ట్ ఉత్తర గేటు నుంచి ఒక వాహనం బయటకు వస్తుండగా, అదే అదనుగా మరో వాహనంలో వచ్చిన ఆగంతకుడు లోపలికి ప్రవేశించాడు. అతని వద్ద షాట్‌గన్, ఇంధనంతో కూడిన క్యాన్ ఉండటాన్ని గమనించిన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, పామ్ బీచ్ కౌంటీ షెరిఫ్ డిప్యూటీలు అతన్ని అడ్డుకున్నారు. ఆయుధాలు కింద పెట్టాలని ఆదేశించారు. అయితే, ఆ వ్యక్తి ఇంధనం క్యాన్‌ను కింద పెట్టి, తన వద్ద ఉన్న షాట్‌గన్‌ను ఏజెంట్ల వైపు గురిపెట్టాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు అతనిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతను అక్కడికక్కడే మరణించినట్లు పామ్ బీచ్ కౌంటీ షెరిఫ్ రిక్ బ్రాడ్‌షా ధృవీకరించారు. ఈ ఘటనలో సిబ్బంది ఎవరికీ గాయాలు కాలేదు. మృతుడిని నార్త్ కరోలినాకు చెందిన 20 ఏళ్ల యువకుడిగా అనుమానిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం అతను కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఘటన జరిగిన సమయంలో ట్రంప్, ఆయన భార్య మెలానియా వైట్‌హౌస్‌లో ఉన్నారు. నిందితుడి ఉద్దేశం ఏమిటి, అతని మానసిక పరిస్థితిపై ఎఫ్‌బీఐ దర్యాప్తు చేస్తోంది. గతంలో 2024లో ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన నేపథ్యంలో ఈ తాజా ఘటన భద్రతా వర్గాలను మరోసారి అప్రమత్తం చేసింది.

## వైఎస్సార్సీపీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శిగా వీర గంధం రత్నబాబు చౌదరి.

### మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు.

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 22 ( నంది పత్రిక )** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం కార్యదర్శిగా నంద్యాలకు చెందిన వీర గంధం రత్నబాబు చౌదరి నియమితులు అయ్యారు. రైతు కుటుంబంలో పుట్టిన రత్నభాబు చౌదరి చదువు పూర్తి అయిన తర్వాత ఫెర్టిలైజర్,సీడ్ వ్యాపారాల్లో పనిచేశారు.వ్యాపారంలో మెళు కువలు నేర్చుకొని మరెందరి కో ఉపాధి కల్పించాలని సీడ్ వారం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసి పలువురికి ఉపాధి కల్పించారు. సేవగుణం ఉండడంతో రాజకీయాల్లోకి వచ్చారు.మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి ఆశీర్వాదంతో వైసీపీలో చురుకుగా ఉంటూ రైతుసమస్యలపై దృష్టి పెట్టీ రైతులకు అండగా ఉండేవాడు. సేవాగుణం అధిష్టానం గుర్తించింది.పార్టీ అభివృద్ధికి,రైతు సమస్యలపై సాగిస్తున్న పోరాటం చూసి ఈ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్నవారికి పదవులు వస్తాయి అనేందుకు నిదర్శనం అన్నారు.పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా పార్టీకి,రైతులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.



# పాక్ లో ఉగ్రదాడి...

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని బన్ను జిల్లాలో శనివారం సైనిక కాన్వాయ్ లక్ష్యంగా జరిగిన ఆత్మాహుతి దాడిలో ఇద్దరు పాక్ సైనికులు, ఐదుగురు ఉగ్రవాదులు సహా మొత్తం 16 మంది మరణించారు. మృతుల్లో లెఫ్టినెంట్ కల్నల్ స్థాయి అధికారితో పాటు పౌరులూ ఉన్నట్లు సమాచారం. పలువురు సైనికులు గాయపడ్డారు. 15 రోజుల వ్యవధిలో ఇది మూడో ఆత్మాహుతి దాడి. నిఘా వర్గాల సమాచారంతో బన్ను జిల్లాలో భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టాయి. బన్ను నగరాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు సిద్ధమైన ఓ ఆత్మాహుతి దళ సభ్యుడిని, ఉగ్రవాదులను సైన్యం అడ్డుకుంది. ఈ క్రమంలో జరిగిన తీవ్రమైన కాల్పుల్లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. అనంతరం, ఉగ్రవాదులు పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని సైనిక కాన్వాయ్‌లోని ఒక వాహనంపైకి నడిపి ఢీకొట్టారు. ఈ ఘటనలో లెఫ్టినెంట్ కల్నల్ షాజాదా గుల్ అమరులయ్యారని సమాచారం. అయితే, ఇటీవలి కాలంలో పాక్‌లో ఉగ్రదాడులు పెరిగాయి. కొద్దిరోజుల క్రితం బజౌర్ జిల్లాలోని ఓ చెక్ పాయింట్ వద్ద మరో ఆత్మాహుతి దాడి జరిగింది. పేలుడు పదార్థాలతో కూడిన వాహనం ఢీకొట్టడంతో ఆ సమయంలో 11 మంది సైనిక సిబ్బంది సహా 12 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే మలంగిలోని ఓ మదర్సా ఉన్న భవనం వద్ద కూడా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి భవనం పూర్తిగా ధ్వంసం అవ్వడంతో పాటు పరిసర ప్రాంతాల్లోని భవనాలు, అనేక ఇళ్లు దెబ్బతిన్నాయి.

## యూత్ కాంగ్రెస్ షర్ట్ లెస్ నిరసనపై తీవ్రస్థాయిలో స్పందించిన ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగిన 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోనే అత్యంత పురాతన పార్టీ అయిన కాంగ్రెస్ సైద్ధాంతికంగా దివాలా తీసిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని ఆదివారం మీరట్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో విమర్శించారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ ఘటనపై మోదీ స్పందిస్తూ, "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ప్రజలు కష్టపడుతుంటే, దేశ ప్రగతిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సదస్సును భారత్ నిర్వహించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. కానీ కాంగ్రెస్ ఈ ప్రపంచ వేదికను తమ నీచ, నగ్న రాజకీయాలకు వాడుకుంది" అని అన్నారు. "విదేశీ అతిథుల ముందు కాంగ్రెస్ నేతలు నగ్నంగా నిలబడ్డారు. అసలు మీ నగ్నత్వం దేశానికి ఇప్పటికే తెలుసు, మళ్లీ కొత్తగా బట్టలు విప్పాల్సిన అవసరం ఏముంది?" అని ప్రధాని ప్రశ్నించారు. సొంత దేశం పరువు తీయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుందని ఆయన ఆరోపించారు. తనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు తన సమాధి తవ్వాలని చూడటం, తన తల్లిని దూషించడం వంటివి చేస్తున్నారని, అయితే దేశ ప్రతిష్ఠకు సంబంధించిన కార్యక్రమంలో ఇలా ప్రవర్తించడం హద్దులు మీరడమేనని అన్నారు. దేశం పరువు తీసిన వారిని విమర్శించాల్సింది పోయి, కాంగ్రెస్ అగ్రనేతలు ఆ నిరసనకారులను ప్రశంసించడం దురదృష్టకరమని మోదీ వ్యాఖ్యానించారు. అయితే, ఈ ఘటనపై కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బీజేపీకి కొత్త అర్థం చెప్పిన షర్మిల...

చంద్రబాబుది బీజేపీతో అధికారిక పొత్తు అయితే, జగన్‌ది అక్రమ పొత్తు అంటూ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్ అని, వీరంతా మోదీ కోసం పనిచేస్తున్నారని షర్మిల ఆరోపించారు. ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ... "ఏఐ సదస్సు వేదికగా ప్రధాని మోదీ ఒక చైనా రోబో బొమ్మను ప్రదర్శించి 70 దేశాల ముందు దేశ ప్రతిష్ఠను దిగజార్చారు. భారతీయ ప్రతిభను తొక్కిపెట్టి చైనా ఉత్పత్తులను చూపించి దేశానికి అవమానం తలపెట్టినప్పుడు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడి నోళ్లు ఎందుకు పెగల్లేదు? అప్పుడు వారికి సిగ్గుగా అనిపించలేదా? కాంగ్రెస్ నిరసనలు తెలిపినప్పుడు మాత్రం వారి నోర్లు పెగిలాయి" అని వ్యాఖ్యానించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, బాధ్యత గురించి బాబు, ఐక్యత గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దేశం కోసం పోరాడుతుంటే మద్దతివ్వాల్సింది పోయి, అధికార పక్షానికి వంత పాడటం సిగ్గుచేటన్నారు. "ట్రంప్ పర్యటన సందర్భంగా అమెరికా ప్రయోజనాల కోసం సున్నా సుంకాలకు ఒప్పుకొని భారత రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టారు. ఇది రైతాంగానికి మరణశాసనం లాంటి బ్లాక్ డీల్ అని, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరమని చెబుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ నిరసన తెలిపింది. ఈ వాస్తవాన్ని చంద్రబాబు, జగన్ అర్థం చేసుకోకపోవడం వారి అవివేకం" అని షర్మిల పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌కు మద్దతు పెరుగుతుండటం చూసి ఓర్వలేకే బీజేపీ తమ నిరసనకు ఉగ్రవాద కోణాన్ని అంటగడుతోందని, ఇది కేంద్ర ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. మోదీ కాషాయ కామెర్లు సోకిన వారు ఇలా కాకుండా ఎలా మాట్లాడతారని ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## జగన్‌కు లోకేశ్ ఘాటు కౌంటర్..

దీనిపై స్పందించిన లోకేశ్, జగన్ గతాన్ని గుర్తు చేస్తూ పలు ఆరోపణలు చేశారు. 'భారత్‌లో పెట్టుబడుల వాతావరణానికి అందరికంటే ఎక్కువ నష్టం కలిగించిన వ్యక్తి, ఇప్పుడు నకిలీ సానుభూతి ప్రదర్శిస్తున్నారు. ఈ కపటత్వం ఆశ్చర్యం కలిగిస్తోంది' అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ గతంలో తీసుకున్న పలు నిర్ణయాలను లోకేశ్ ఏకరువు పెట్టారు. 2017లో ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును అడ్డుకునేందుకు విమానాశ్రయంలో ధర్నా చేశారు. 2019లో అంతర్జాతీయ పెట్టుబడిదారులతో కుదిరిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు. 2020లో అమరావతిలో సింగపూర్ ప్రభుత్వం పెట్టాల్సిన పెట్టుబడులను అడ్డుకున్నారు. 2025లో ప్రభుత్వ నిధుల సమీకరణను నిలిపివేయాలని ఆర్‌బీఐకి లేఖ రాశారు. ఇప్పుడు 2026లో ఏఐ సదస్సు ఘటనపై ఆందోళన చెందుతున్నట్టు నటిస్తున్నారని లోకేశ్ విమర్శించారు.

## కల్తీ నెయ్యిపై శాసనసభలో చర్చకు ఏపీ ప్రభుత్వం సిద్ధం..!?

జరిగిన పరిణామాలు, తీసుకున్న నిర్ణయాలు వంటి అంశాలను సభలో వివరించాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తోంది.ముఖ్యంగా తిరుమల శ్రీవారి లడ్డూ వంటి పవిత్ర ప్రసాదానికి సంబంధించిన అంశం కావడంతో, దీనిపై పూర్తి పారదర్శకతతో చర్చ జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అంశంపై శాసనసభలో చర్చ జరిపి, అవసరమైతే తర్వాత శాసనమండలిలో కూడా చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. సభలో జరిగే చర్చ ద్వారా ఈ వివాదానికి సంబంధించిన అన్ని అంశాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం నుంచి శనివారం వరకు కొనసాగనున్న శాసనసభ సమావేశాల్లో ఏదో ఒక రోజు ఈ అంశాన్ని చర్చకు పెట్టే అవకాశం ఉందని సమాచారం. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఈ అంశంపై తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి సంబంధించిన ఈ వివాదం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీంతో ఈ అంశంపై శాసనసభలో జరిగే చర్చకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రభుత్వం ఈ అంశంపై అధికారికంగా తన వైఖరిని సభలో వెల్లడించడంతో పాటు, అవసరమైన చర్యలపై కూడా స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

## రజకుల అభ్యున్నతికి రూ.100 కోట్లు..

కార్డులు పంపిణీ చేస్తామని, అలాగే స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. జీవో 111 అమలు: రజకుల చిరకాల కోర్కైన జీవో 111 (+ూ 111) అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఎస్సీ జాబితాలో చేరిక: రజకులను షెడ్యూల్డ్ కులాల (ూజ) జాబితాలో చేర్చే అంశంపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉండి, తగిన కృషి చేస్తోందని వెల్లడించారు.బీసీ సంక్షేమానికి పెద్దపీట: మొత్తం బీసీ వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 52 వేల కోట్లు కేటాయించిందని, ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఈ మహాసభ ద్వారా రజకులకు సామాజికంగా, ఆర్థికంగా అండగా ఉంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చిందని మంత్రి చెప్పారు. వృత్తిరిత్యా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి.. రజకుల్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మంత్రి వివరించారు.

# పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం





## విజయవంతంగా 65వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 22 ( నంది పత్రిక )** పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 65వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించినట్లు చెప్పారు. తన పదకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరఫున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డినీ సేవలు అభినందనీయమనీ అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 65వ మెగా వైద్య శిబిరంలో 1200 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి, ముక్కు గొంతుకు సంబందించిన జబ్బులకు, దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.







# ఎపి రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మెన్ రాకను స్వాగతించిన వడ్డెర సంఘం నాయకులు.





**బేతంచెర్ల ఫిబ్రవరి 22 ( నంది పత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలము వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర రావు కు శనివారం సాయంత్రం స్వాగతం పలికారు. అనంతరం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్మెన్ మల్లె ఈశ్వర రావును పూల మాలతో సత్కరంచారు. ఈ సందర్బంగా వడ్డెర సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు లంకా సుబ్బరాయుడు, సంపంగి చిన్నరాజు, చల్ల వెంకట్రాముడు, ఆలకుంట్ల మధు లు మాట్లాడుతూ దేశంలో సుమారు 15 రాష్ట్రాలలో వడ్డెర్లు ఎస్సి లుగా, ఎస్టి లుగా ఉన్నారు. మన రాష్ట్రంలో కూడా స్వాతంత్ర్య అనంతరం వడ్డెర్లు ఎస్టి లుగా ఉండేవారని అన్నారు.అయితే కొన్ని దశాబ్దాల క్రితం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో, వడ్డెర్లను ఎస్ టి జాబితా నుండి తొలగించి,“బిసి -ఎ“జాబితాలో చేర్చిందన్నారు.ఈ మార్పు చేయుటవల్ల, ఎస్టీ రిజర్వేషన్ కోల్పోయిన వడ్డెర్లు, ,విద్యకు, ఉపాధికి, ఉద్యోగాలకు దూరమై, కడు పే దరికంతో,అనేక సమస్యలతో కొట్టు మిట్టాడుతూ జీవనం కొన సాగిస్తున్నారు. కనుక వడ్డెర్ల జీవితాలు బాగు పడాలంటే, వడ్డెర్లను తిరిగి ఎస్టి జాబితాలో చేర్చుటకు ముఖ్య మంత్రితో చర్చించి, వడ్డెర జాతికి న్యాయం చేయాలని, అలాగే వడ్డెర కార్పొరేషన్ నిధుల ద్వారా, వడ్డెర్లకు ఆర్థిక తోడ్పాటు అందివ్వాలని, ఎపి.రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర రావును కోరారు. చైర్మన్ మల్లె ఈశ్వర రావు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబును సంప్రదించి,మన వడ్డెర జాతిని ఎస్టీ జాబితాలో చేర్చుటకు, శాయ శక్తుల తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ దైరక్టర్లు తమ్మి సెట్టి రమాదేవి, జరిపేటి మహాలక్ష్మి, కర్నూలు జిల్లా సీనియర్ వడ్డెర సంఘం నాయకులు,మాజీ డైరక్టర్ జరపటి తిరుపాలుబాబు,జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం (యువజన) ప్రధాన కార్యదర్శి చల్ల అనుదీప్ కుమార్, ప్రజా సంఘం నాయకులు వైబి. వెంకటేశ్వర్లు, హెచ్. కొట్టాల వల్లెపు వెంకటేశ్వర్లు,సంపంగి శివ వడ్డెర్లు పాల్గొన్నారు.

# జిల్లాకు విచ్చేసిన కేంద్ర మంత్రి కుమారస్వామికి ఆత్మీయ స్వాగతం



**కర్నూలు, నంది పత్రిక.....**కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి కి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆత్మీయ స్వాగతం పలికారు.తెలంగాణ రాష్ట్రం జోగులాంబ అమ్మవారి దేవాలయం, మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనం నిమిత్తం కర్నూలు ఎయిర్పోర్ట్ కి విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి కి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి రోడ్డు మార్గంలో అలంపురం బయలుదేరి వెళ్లారు. అక్కడ వెలసిన జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. జిల్లాలో ఏర్పాటు కానున్న పరిశ్రమలు, ఇతర అభివృద్ధి పనుల పురోగతి పై కలెక్టర్ మంత్రికి వివరించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డీఎస్పీ బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి బాలలు క్రీడలతో జీవిత సత్యాలు తెలుసుకుంటారు.



## శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా జరిగిన వార్షిక క్రీడా దినోత్సవం- బ్లేజింగ్ రాకెట్స్-2026

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 22 ( నంది పత్రిక )** నేటి బాలలు క్రీడలతో జీవిత సత్యాలు తెలుసుకుంటారు తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .ఎం.డి.ఫిరోజ్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ లో శ్రీ సంకల్ప్ పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవం – బ్లేజింగ్ రాకెట్స్–2026కు సంబంధించి కార్యక్రమం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జనరల్ సెక్రటరీ ఆఫ్ టి.డి.పి శ ఎన్.ఎం.డి ఫిరోజ్ ,శ్రీ సంకల్ప్ విద్యాసంస్థల అధినేత శ్రీ సుధాకర్ ,వారి సతీమణి రమ్యా రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ దివ్యకోషి , పాఠశాల బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి సాదర సత్కారం అనంతరం వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి క్రీడోత్సవాన్ని ప్రారంభించారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని, శారీరక మానసిక దృఢత్వాన్ని చేకూర్చే లక్ష్యంతో ఈ క్రీడా వేడుకలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. క్రీడలు విద్యతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో తోడ్పడతాయని పాఠశాల చైర్మన్ సుధాకర్ సందేశం ఇచ్చారు. క్రీడోత్సవం ప్రారంభంలో భాగంగా విద్యార్థులు ఆకర్షణీయమైన మార్చ్ ఫాస్ట్, స్కేటింగ్, డ్రమ్స్ వాయిద్యాలతో చూపరుల దృష్టిని ఆకర్షించారు. స్వాగత నృత్యం, క్రీడా నృత్యం, మ్యూజిక్, చీరా డ్యాన్స్, హవాలా హోప్ డాన్స్ లు అందరినీ అలరించాయి. కరాటే, యోగా, ఎరోబిక్స్, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రాంగణమంతా క్రీడా వస్తువుల చిత్రాలతో, ప్రపంచ ప్రసిద్ధికెక్కిన క్రీడాకారుల చిత్రాలతో, అందమైన క్రీడా రంగవల్లులతో శోభాయమానంగా కనువిందు చేసింది. తదనంతరం విద్యార్థుల విభాగాల వారీగా వివిధ రకాల క్రీడా పోటీలు కబడ్డీ, కోకో, వాలీబాల్, బాస్కెట్ బాల్, లాంగ్ జంప్, హై జంప్ లతో పాటు వివిధ రకాల వినోద క్రీడలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోటా పోటీగా రాణించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ నేటి బాలలు క్రీడల ద్వారా ఎన్నో జీవిత సత్యాలను తెలుసు కుంటారని, గెలుపు కోసం శ్రమించడం,ఓటమిని అంగీకరిం చడం వంటి జీవిత పాఠాలను విద్యార్థి గ్రహిస్తాడని ప్రబో ధించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మధ్య విభిన్న క్రీడా పోటీలను నిర్వహించటం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ క్రీడోత్సవం రెండు రోజులపాటు కొనసాగుతుందని అనగా 22/02/26న ప్రారంభమైప్రారంభమై 23/02/26న ముగుస్తుందని, క్రీడాపోటీలలో విజేతలైన ప్రతి ఒక్కరికీ బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుందని పాఠశాల యాజమాన్యం వారు తెలిపారు.





# ఉత్సాహంగా సాగిన హ్యాపీ సండే

**కర్నూలు నంది పత్రిక.....** ప్రజల్లో ఆరోగ్యం, ఆనందాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని పునఃప్రారంభించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. ఆదివారం కొండారెడ్డి బురుజు వద్దనున్న పార్కులో తొలి హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్యాన్స్, యోగా, జానపద గీతాలు, చెస్, కబడ్డీ, సంగీతనృత్య ప్రదర్శనలు నిర్వహించి ఉద్యవన సందర్శకుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. హ్యాపీ సండే కార్యక్రమం ద్వారా అన్ని వయస్సుల వారిలో ఆరోగ్యంపై అవగాహన పెంపుతో పాటు సామాజిక సౌహార్దం బలపడుతుందని పేర్కొన్నారు. నగర ప్రజలు ప్రతి నెలా 2వ, 4వ శనివారాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఎం.పవన్, డిఈఈ క్రిష్ణలత, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉయ్యాలవాడ స్వాతంత్ర్య స్ఫూర్తి చిరస్మరణీయం



**కర్నూలు నంది పత్రిక......** స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. ఆదివారం ఉయ్యాలవాడ వర్ధంతి సందర్భంగా వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో ఉయ్యాలవాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. 1857 తిరుగుబాటు కంటే ముందే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించిన తొలి వీరుడిగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చరిత్రలో నిలిచారని తెలిపారు. ఆయన త్యాగం, దేశభక్తి, ఆత్మగౌరవ పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్మరణీయమని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని మేనేజర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆర్ఐ జిఎం శ్రీకాంత్, సిబ్బంది జగదీష్, పరుశురాం, సుబ్రహ్మణ్యం, రాజేష్, నవీన్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# 1857 తిరుగుబాటు కంటే ముందే బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేసిన తొలి తిరుగుబాటు వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి



## జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

కర్నూలు నంది పత్రిక...... కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి ని పురస్కరించుకొని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, సెట్కూరు సీఈఓ డా.వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి లక్ష్మి నారాయణ మొదలగు వారు నర్సింహా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, 1857 తిరుగుబాటు కంటే ముందే బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేసిన తొలి తిరుగుబాటు వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని, 1846లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా తిరుగుబాటు చేసి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించిన మహావీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గారేనని పేర్కొన్నారు. ఆయన త్యాగం, దేశభక్తి, ఆత్మగౌరవ పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఓర్వకల్లులోని కొత్త విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడం ద్వారా ఆయన వారసత్వాన్ని గౌరవించిందని తెలిపారు. సెట్కూర్ సీఈఓ డా. వేణుగోపాల్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనేది అనేక మంది మహనీయుల త్యాగాల ఫలితమని, ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజ సేవ,



దేశాభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా టూరిజమ్ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి ధైర్యసాహసాలు, నిస్వార్థ త్యాగం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. చరిత్రను తెలుసుకొని మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలని కోరారు. . ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం & సెట్కూరు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్



బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 22: బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన పార్టీలు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో నామినేటెడ్ పదవులలో పాలిస్తున్న పార్టీలు బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రఘు రాముడు యాదవ్ డిమాండ్ చేశారు. భారత చైతన్య యోజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడ గుంటూరు హైవే లో నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా గల మైదానంలో ఆదివారం బీసీ సింహ గర్జన జరిగిందని రఘు రాముడు పేర్కొన్నారు. బహిరంగ సభకు ఆదివారం ఆత్మకూరు డివిజన్ నుంచి బీసీ నాయకులు బీసీ వై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ బండారు నాగేశ్వరావు నాయకత్వంలో పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మాదిరిగా ఆంధ్రప్రదేశ్లో కూడా బీసీలంతా ఏకం కావాలని బీసీలకు రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని వారు కోరారు అని రఘురాముడు పేర్కొన్నారు. ప్రభుత్వాలు బీసీల అభివృద్ధి పట్ల చిన్నచూపు చూస్తున్నాయని, మహానుభావులు ఏ లక్ష్యంతో పని చేశారో వారి ఆశయాలను ముందుకు తీసుకొని పోవడం జరుగుతుందని పేర్కొన్నారు 75 సంవత్సరాల నుండి ఓ బీసీల కోసం రాయబడిన 340 ఆర్టికల్ ఎందుకు అమలు కాలేదని ఓబిసి కులా దారిత జనగణన లోనే 52 నుంచి 60 శాతం ఉన్న ఓబీసీల అభివృద్ధి దాగి ఉందని ఈ డబ్ల్యూ ఎస్ 10 శాతం రిజర్వేషన్ అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు మండలం నుండి బీసీ నాయకులు టీచర్ కృష్ణుడు పాల రాముడు రామసుబ్బయ్య రంగస్వామి తదితరులు పాల్గొన్నారని రఘు రాముడు వివరించారు.

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలి: ఎస్. రఘురాముడు యాదవ్

వెలుగోడు, ఫిబ్రవరి 22 (నంది పత్రిక): రాష్ట్రంలో బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు, జనాభా నిష్పత్తి ప్రకారం చట్టసభల్లో మరియు నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి. రఘురాముడు యాదవ్ డిమాండ్ చేశారు. భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో విజయవాడగుంటూరు హైవేలో నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న మైదానంలో నిర్వహించిన “బీసీ సింహ గర్జన” బహిరంగ సభకు ఆదివారం ఆత్మకూరు డివిజన్ నుంచి బీసీ నాయకులు భారీగా బయలుదేరిన నాయకులు. బీసీవై పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నంద్యాల డా. బండారు నాగేశ్వరరావు నాయకత్వం. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు, తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్న విధానాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా బీసీలంతా ఏకమై తమ హక్కుల సాధనకు ముందుకు రావాలని మరియు బీసీలకు రక్షణ చట్టం వెంటనే అమలు చేయబడుతుంది. ప్రభుత్వాలు బీసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని. స్వాతంత్ర్యం తర్వాత 75 సంవత్సరాలుగా ఓబీసీల కోసం రాజ్యాంగంలో 340వ అధికరణం ఎదురు, దాని అమలులో స్పష్టత లేకపోవడం బాధాకరమని. కుల ఆధారిత జనగణన ద్వారా ఓబీసీల జనాభా 52 నుండి 60 శాతం వరకు ఉన్నట్లు వెల్లడవుతుందని, వారి సమగ్ర అభివృద్ధి ఆ దిశలోనే సాధ్యమని సూచిస్తుంది. ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు టీచర్ కృష్ణుడు, పాల రాముడు, రామసుబ్బయ్య, రంగస్వామి ఉన్నారు.



## పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి



నంది పత్రిక–డోన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఆదివారం నంద్యాల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పలు ఆధ్యాత్మిక మరియు శుభకార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు.

**గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం** ధర్మవరం పంచాయతీ, కోట్లవారి పల్లెలో గంగపుత్ర సంఘం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిర్వహించిన “శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ“ మహోత్సవానికి మన్నె సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ వారు ఆయనను ఘనంగా సన్మానించారు.

**నూతన వధూవరులకు ఆశీర్వచనాలు** అనంతరం ఆయన జిల్లాలోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో జరిగిన హరిప్రియ – రఘురామిరెడ్డిల వివాహానికి హాజరై, కొత్త దంపతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నంద్యాల ా కన్వెన్షన్ హాల్ లో జరిగిన నాగార్జున రెడ్డి – సౌమ్య రెడ్డిల వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. బాలాజీ కళ్యాణ మండపం: వంకదారి శ్రీనివాసులు కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాల్లో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి



నంది పత్రిక –డోన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి ఆదివారం పలు సామాజిక, ఆధ్యాత్మిక మరియు శుభ కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు. గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ డోన్ మండలం, ధర్మవరం పంచాయతీ పరిధిలోని కోట్లవారి పల్లెలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో గౌతమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గంగపుత్ర సంఘం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు మేళతాళాలతో, సాంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిదంగా డోన్ పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్న రామకృష్ణాపురం దిలీప్ చక్రవర్తి నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ మహోత్సవానికి గౌతమ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, నూతన గృహం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కర్నూలులోని బైరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన అనుష మరియు జగదీష్ల వివాహ వేడుకకు ఆయన హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.



# శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నావ్ జగన్ ఇక వైసీపీ పతనమే.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 22 . (నంది పత్రిక ):తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామితో పెట్టుకున్నావ్, నీ స్వార్థ రాజకీయం కోసం శ్రీవారిని వాడుకుంటున్నావ్ జగన్ ఇక మీ వైసీపీ పతనం మొదలైనట్లేనని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం భారత తొలి తిరుగుబాటు యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి విలేకరులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీల ప్రవర్తన చాలా అభ్యంతకరం, ఛిగ్గుచేటనీ, శ్రీ వేంకటేశ్వరస్వామిని వైసీపీ రాజకీయాల్లోకి లాగడం, వాడుకోవడం భాధేస్తోందన్నారు. 11 మంది వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకీ రారు, శ్రీవారిని రాజకీయంగా వాడుకోవడం మహా పాపమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శ్రీ వేంకటేశ్వరస్వామిని నల్లరాయి అన్న నాస్తికుడు భూమన కరుణాకర్ రెడ్డి కీ టీ టీ డి చైర్మన్ ఇచ్చి వైసీపీ ఎంతో పాపం ముటకట్టుకుందని, భూమన హిందువు కాదని,



ఆయన కూతురు వివాహం ఏ సాంప్రదాయం ప్రకారం చేశారో తిరుపతి, రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. మరో వైసీపీ నేత టీ టీ డి చైర్మన్ ఉన్న వై వి సుబ్బారెడ్డి తిరుమలలో గోవిందనామం బదులు బైబిల్ చేత పట్టుకొని జగన్ రక్షకా అంటు తిరుగుతారు. వైసీపీ గత ఐదేళ్ల పాలనలో దేవుళ్ళకు, దేవాళయాలకు రక్షణ లేకుండా చేశారని, తిరుమల దేవాలయ విద్యుత్ అలంకరణలో సిలువను చూపిస్తారు, టీ టీ డి బస్సు టికెట్ల పై అన్యమత ప్రచారం చేస్తారు, శ్రీ రాముడి తల తీసి ఎత్తుకెళుతారు, దేవుడి రథం తగలబెడతారు ఆ మహా పాపం వల్లే వైసీపీ 11 సీట్లకు పడిపోయింది. అయినా వైసీపీలో మార్పు రాలేదు, ఆ నాయకులకు బుద్ధి రాలేదని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసన మండలిలో శ్రీవేంకటేశ్వరస్వామినీ పాంప్లేట్లలా మార్చి, కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకొని వైసీపీ ఎమ్మెల్సీ లు ప్రచారం చేయడం, ధర్నా చేయడం, గోవిందా, గోవిందా, జై జగన్ అంటు నినాదాలు ఇది మంచి పద్ధతి కాదని ప్రజలు విమర్శలు చేస్తే మళ్లీ బుకాయిస్తూ చెప్పులు వేసుకోలేదంటారు, అక్కడ మహిళా ప్రతినిధులు వారి ఇళ్లలో నిత్యం పూజలు చేస్తారు, వారికీ ఇది తప్పు అనిపించలేదా, చాలా భాధగా ఉందన్నారు. జగన్ ఒక వైపు రౌడీలను తయారు చేస్తూ, మరో వైపు దేవుళ్లను తిట్టేవాళ్ళను తయారు చేస్తున్నారనీ, జగన్ ఇటీవల మాట్లాడుతూ ఆచితూచి మాట్లాడాలని అంటున్నారని, మాట్లాడడం కాదు జగన్ ఆచి తూచి అడుగులు వేస్తే బాగుపడతావ్ అన్నారు. కొందరు వైసీపీ పిల్ల నాయకులు ఆసుపత్రి కీ, జైలుకు, తిన్నా, పడుకున్నా టీడీపీ నే గుర్తుకు వస్తుందన్నారు, మా ఉమ్మడి పాలన ప్రజా పాలన చేస్తున్నాం కాబట్టే మీకు భయమేస్తోంది, ఇది నిజం మీ వైసీపీ పతనం మొదలైందని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# టీడీపీ కార్యకర్త లింగన్న మృతదేహానికి నివాళి

మంత్రాలయం , ఫిబ్రవరి 22,మనం న్యూస్ ; మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన టీడీపీ బూత్ ఇన్చార్జి రామాంజినేయులు తండ్రి లింగన్న ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం టిడిపి ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్.రఘునాథ్ రెడ్డి గ్రామానికి చేరుకుని లింగన్న భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి , ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రూ.10,000 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆయనతోపాటు పోలి శివ, పోలి వీరేష్, నరసింహులు, శీనా, హనుమంతు, తిమ్మప్ప తదితరులు పాల్గొని లింగన్న మృతదేహానికి నివాళులు అర్పించారు.



## దేశంలోనే వేగవంతమైన మెట్రో...

దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో సేవలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఈ సర్వీసులను లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో గంటకు గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఈ మీరట్ మెట్రో దేశంలోనే అతి వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలిచింది. మీరట్ మెట్రో సేవలు ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆధునిక రవాణా వ్యవస్థతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా నమో భారత్ రైలు సేవలను కూడా ప్రధాని ప్రారంభించారు. ఢిల్లీ–మీరట్ మధ్య రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టీఎస్) కారిడార్‌పైనే మీరట్ మెట్రో కూడా నడవడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత.

# సీపీఐ పోరాటాల ఫలితం బుక్కాపురం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు

## సీపీఐ బృందానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి హామీ

మహానంది. ఫిబ్రవరి 22 . (నంది పత్రిక ):మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఇళ్ల స్థలాల కోసం సీపీఐ దశాబ్దాలుగా చేస్తున్న నిరంతర పోరాటాలకు ఫలితం లభించింది. అర్హులైన నిరుపేదలందరికీ తక్షణమే న్యాయం చేస్తామని శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. బుక్కాపురం గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్ 26-1, 30లలో ఉన్న సుమారు 2.50 ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటాయించాలని కోరుతూ సీపీఐ జిల్లా ప్రతినిధి బృందం శనివారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ, బుక్కాపురం పేదల సొంత ఇంటి కల కోసం సీపీఐ నిరంతరం ఆందోళనలు చేస్తూనే ఉందన్నారు. గతంలో 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ప్రస్తుత ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చొరవతో ఇదే సర్వే నంబర్లలోని ప్రభుత్వ భూమిని లేఅవుట్ చేసి, అర్హులైన పేదలకు 'డి-పట్టాలు' పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా పేదలు ఇళ్లు నిర్మించుకోకుండా అడ్డంకులు సృష్టించిందని, పేదలకు దక్కాల్సిన భూమిని పంపిణీ చేయకుండా కాలయాపన చేసిందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. సీపీఐ నాయకుల వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పేదలకు న్యాయం చేసే విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. గత నెల 30వ తేదీన మహానంది తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలోనే తాను అధికారులకు కఠిన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. పేదలకు గతంలో కేటాయించిన ప్రభుత్వ భూములను ఇతరులు ఆక్రమించుకోవడం తగదని, అక్రమాలకు తావులేకుండా నిరుపేదలకే ఆ స్థలాలు దక్కాలని అధికారులను ఆదేశించినట్లు వివరించారు. సీపీఐ పోరాటాలను గుర్తించి స్పందించిన ఎమ్మెల్యే, రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించి గుర్తించిన 75 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలకై కేటాయిస్తూ తగిన ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదలకు న్యాయం జరిగే వరకు సీపీఐ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ




కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సుంకయ్య, మోటా రాముడు, పార్టీ నాయకులు మురళీధర్, సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి టి. ప్రతాప్, మహానంది మండల కార్యదర్శి ఆర్. సామేలు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, సహాయ కార్యదర్శి పి. రాజు, రాజేశ్వరయ్య, సీపీఐ అబ్బిపురం శాఖ కార్యదర్శి లక్ష్మయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహానంది మండల కార్యదర్శి లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి రామేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొత్తూరు సుబ్బరాయునిలో ఆదివారం విశేష పూజలు

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



పాణ్యం. ఎస్.కొత్తూరు. నంది పత్రిక. ఫిబ్రవరి 22.పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.

# బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

**స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యలవాడ నరసింహ రెడ్డి 179 వ వర్ధంతి**





కర్నూలు నంది పత్రిక..... బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.సందర్భంగా కర్నూలు నగరం ఏ క్యాంపు నందు ఉయ్యలవాడ నరసింహ రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గం కల్లూరు నుండి ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ వరకు జరిగే ర్యాలీ నీ జెండా ఊపి ప్రారంభించిన నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మరియు ఎస్వీ మోహన్ రెడ్డి మరియు నంద్యాల ఎంపీ బై రెడ్డి శబరి మరియు రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, రేనాటి సూర్యుడుగా కొలవబడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధానికి పదేళ్ళ ముందే, బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి . రాయలసీమలో రాయలకాలం నుండి పాలెగాళ్ళు ప్రముఖమైన స్థానిక నాయకులుగా ఉండేవారు. అట్లాంటి వారిలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకడు ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి మరియు నాయకులు..

# ఈనెల 27 విజయవాడ ధర్నా చౌక్ లో జరుగు ధర్నాను విజయవంతం



కర్నూలు నంది పత్రిక.... ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27 విజయవాడ ధర్నా చౌక్ లో జరుగు ధర్నాను విజయవంతం చేయాలని రాయలసీమ విశ్వవిద్యాలయం ఎదుట గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణకుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని కేవలం 1200 కోట్లు ఫీజు బకాయిలు విడుదల చేసి మిగతా బకాయిలను గాలికి వదిలేయడం సరికాదని ఆయన అన్నారు, జీవో నెంబర్ 77 రద్దు చేయాలి, అలాగే ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 27 విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరుగు మహాధర్నాను విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు యూనివర్సిటీ నాయకులు అమర్, రవి, సుధాకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు**

వై ఎస్ ఆర్ కడప చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి 22 నంది పత్రిక: ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.లి అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవసెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు.లి ఈ నెల 23వ తేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.లిప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి పోలీసుల ఘన నివాళి..





కర్నూలు నంది పత్రిక.... తెలుగు నేల గర్వించదగ్గ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన వీరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ఉయ్యాల వాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి , ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ.... బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 1846 సంవత్సరంలో జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన తొలి వీరులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకరని పేర్కొన్నారు.యువత దేశభక్తి, త్యాగం, నిబద్ధత వంటి విలువలను అలవర్చుకోవాలని, సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు, ఆర్ ఎస్సైలు, ఎఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జమాఆతె ఇస్లామీ హింద్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో రమజాన్ కిట్లు వితరణ.




నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 22 ( నంది పత్రిక ) ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం జమాఆతె ఇస్లామీ హింద్, నంద్యాల శాఖా 'రమజాన్ కిట్లు' పంపిణి చేసింది. గోల్డెన్ బేకరి పై అంతస్తులో జరిగిన 'కిట్ల వితరణ' కార్యక్రమాన్ని పట్టణ అధ్యక్షులు అబ్దుల్ సమద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా సమద్ మాట్లాడుతూ ప్రతి రమజాన్ మాసంలో దాతల సహకారంతో పేద ముస్లింలకు కిట్లు పంచడం ఆనవాయితి. ఈ సంవత్సరం కూడా ముందుగా గుర్తించిన రెండు వందల యాభై మందికి బియ్యం, మంచి నూనే తదితర పదమూడు రకాల ఆహార దినుసులు గల కీట్లు పంపిణి చేసారు. గోల్డెన్ బేకరి వారు రూ. 1200/- విలువ గల ప్యాకెట్ రు. 1000/- కే తయారు చేసి ఇచ్చినందుకు సమద్ అభినందించారు. దైవ ప్రసన్నత కోసం నేడు రెండున్నర లక్షల విలువైన కిట్లు పంచడం సంతోషకరమని ఈ పవిత్ర కార్యంలో చేయూత ఇచ్చిన దాతలకు సహకరించి క్యాడర్ కు సమద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు హాఫీజ్ షోయబ్ జమా, పివి ముస్తఫా, సీ.యం.జకరియా, ముహమ్మద్ ఫయాజ్, విశ్రాంత లెక్చరర్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడారు. ఇంకా ఎస్ఐఒ ప్రెసిడెంట్ అబ్దుల్లా, బ్రదర్ ఇందాదుల్లా, ఖాజా, గోల్డెన్ బేకరి అఫ్రోజ్, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

జకాత్ చెల్లింపుకు అప్పీల్: జమాఆతె ఇస్లామి హింద్ వివిధ కార్యక్రమాల ద్వారా నిరంతరం ప్రజలకు సేవ చేస్తుందని, ఇస్లాంలో అర్హులు జకాత్ తప్పక చెల్లించాలి. మీ జకాత్ లో కొంత భాగం జమాఆతె ఇస్లామీ కి చెల్లించవలసిందిగా ముస్లీం ప్రజానీకానికి అనీల్ చేసారు.




# రెడ్డి సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



కేసముద్రం, ఫిబ్రవరి 22(నంది పత్రిక):కేసముద్రం మండల రెడ్డి సేవా సంఘం నూతన అధ్యక్షునిగా బీరం గోపాల్ రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా పోలేపల్లి చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పోలేపల్లి సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిగా మిరియాల యాకూబ్ రెడ్డి, కోశాధికారిగా మారం సమ్మిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గంట బాలకృష్ణ రెడ్డి, గంజి శ్రీనివాస్ రెడ్డి, వేం పుల్లారెడ్డి, గౌరవ సలహాదారులుగా అంబటి మహేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షునిగా కరివేదుల కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**



కర్నూలు నంది పత్రిక...... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ఉద్యమం లేనిది ఏ హక్కు సాధించలేం





## కీసరలో వైభవంగా 211వ వారం జ్ఞానమాల కార్యక్రమం ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుడు, జాతీయ గౌడ సంఘం నాయకులు వనందాస్ లక్ష్మీనారాయణ గాడ్

**కీసర:** ఉద్యమం చేయకుండా భూ ప్రపంచంలో ఎలాంటి హక్కులు సాధించలేమని తెలంగాణ ఉద్యమకారుడు, జాతీయ గౌడ సంఘం నాయకులు, మాజీ టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వనందాస్ లక్ష్మి నారాయణ గౌడ్ పేర్కొన్నారు. కీసర మండల అంబెడ్కర్ సంఘం అద్వర్యంలో 211వ వారం జ్ఞానమాల కార్యక్రమం వైభవంగా జరిగింది. మండల అంబెడ్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ కమిటీ సభ్యులు ముఖ్య అతిధి తెలంగాణ ఉద్యమకారుడు వనందాస్ లక్ష్మి నారాయణ గౌడ్ కి అంబెడ్కర్ చిత్రపటంకు జ్ఞాపికగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా చేసిన పోరాటం చేసిన ఉద్యమకారులను కీసర మండల అంబెడ్కర్ సంఘం గుర్తించినందుకు గర్వంగా ఉందన్నారు. ఉద్యమాలకు పురిటిగడ్డ కీసర మండలం ఇక్కడ మొదలు పెట్టిన ఏ ఉద్యమమైన లక్ష్యం సాధించిందని అలాంటి కీసరలో మరో ఉద్యమం జ్ఞానమాలతో మొదలైందన్నారు. పార్టీల జెండాల కింద పనిచెస్తూనే యువత నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రత్యేక రాష్ట్ర స్థాయి సాధన కోసం చేసిన 14ఏండ్ల పోరాట సందర్భాలను సభవేదిక ద్వారా పంచుకున్నారు. కార్యక్రమంలో మండల అంబెడ్కర్ సంఘం ఉపాధ్యక్షుడు పులిపాక తిరుపతి, కోశాధికారి రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శి సుమన్ బన్నీ, ముఖ్య సలహాదారులు చినింగని ఆనంద్ రావు, మంగళపురి వెంకట్ రెడ్డి, రాగుల రమేష్ ముదిరాజ్, కీసర అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ తుడుం బాల్ రాజ్, మొరుగు క్రాంతి కుమార్, కీసర బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చినింగని బాల్ రాజ్, కీసర కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్, మండల కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి హనుమంత రెడ్డి, కీసర మాజీ వార్డు సభ్యులు శీలం మల్లేష్, చిర్యాల్ అంబేద్కర్ సంఘం నాయకులు బత్తుల బాల కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు బుడిగే జగన్, నిజం ఛానల్ రిపోర్టర్ బాల కృష్ణ పలువురు పాల్గొన్నారు.



# భూక్య మంగు కుటుంబానికి అండగా రంగాపురం గ్రామ నాయకులు.



**కేసముద్రం, ఫిబ్రవరి 22(నంది పత్రిక):** రంగాపురం గ్రామానికి చెందిన భూక్య మంగు ఇటీవల స్వర్గస్థులవగా ఆదివారం నిర్వహించిన మంగు దశదిన కర్మ సందర్భంగా గ్రామ నాయకులు మంగు నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో, మంగు కుటుంబ సభ్యులకు ఖర్చుల నిమిత్తం నాయకులు అందరూ కలిసి రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంగు మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, శోకసప్త కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కందునూరి మహేష్, బొట్టు రమేష్, భూక్య లింగ్యా, భూక్య వీరన్న, భూక్య కరుణాకర్, జాటోత్ రాజేందర్, మాలోత్ విజయ్ తదితరులు పాల్గొని మంగు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# గిర్ని తండాలో ఉచిత వైద్య శిబిరం.




**కేసముద్రం, ఫిబ్రవరి 22(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గిర్ని తండాలో మహబూబాబాద్ శ్రీరాం హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ప్రవీణ్ నాయక్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వంద మంది గిరిజనులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు ప్రాథమిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ బానోతు విజయ, బద్రు, బానోతు కిషన్, హనుమలు పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించారు. వైద్య శిబిరంలో స్థానిక గిరిజనులకు సుమారు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

# మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం





**కేసముద్రం, ఫిబ్రవరి 22(నంది పత్రిక):** మున్నూరుకాపులు రాజకీయాల్లో రాణించాలని మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు చందా గోపి అన్నారు. ఆదివారం కేసముద్రం మున్సిపల్ పరిధిలోని అమీనాపురం ఎం.కె.కన్వన్షన్ లో మున్నూరుకాపు సంక్షేమ సంఘ 23వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇటీవల కేసముద్రం మండల పరిధిలోని స్థానిక సంస్థలు, పురపాలక ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించిన ప్రజా ప్రతినిధులను సంఘ బాధ్యులంతా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చందా గోపి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మున్నూరుకాపులు రాజకీయాల్లో రాణించాలని, ఆ మేరకు మనమంతా వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక, పురపాలక ఎన్నికల్లో విజయం సాధించిన కేసముద్రం మున్సిపాలిటీ 11వార్డు కౌన్సిలర్ ఆగె రాము, అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్, ఉపసర్పంచ్ కొంతం జ్యోతి వెంకన్న, చిన్నముప్పారం సర్పంచ్ రాయిలి భవాని శేఖర్, తాళ్లపూసపల్లి ఉప సర్పంచ్ బండారు దేవేంద్ర, అన్నారం గ్రామ సర్పంచ్ బండి పృధ్వీరాజ్ తదితరులను శాలువాతో సన్మానించి, మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కముటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం, వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల సుధాకర్, గౌరవ సలహాదారులు తుంపిళ్ల శ్రీనివాస్, దామరకొండ ప్రవీణ్ కుమార్, గుంజపొడుగు కొమ్మాలు, గనె యాదగిరి, మున్నూరుకాపు కుల సంఘం అధ్యక్షులు కముటం శ్రీనివాస్, సాంకేతిక విభాగం అధ్యక్షులు పిన్ని రాము, ఉపాధ్యక్షులు పాల శ్రీనివాస్, సుందర్ వెంకన్న, నూకల వెంకటేశ్వర్లు,



కముటం పెద్దస్వామి, సహాయ కార్యదర్శులు లక్కాకుల సత్యనారాయణ, మామిడి శోభన్ బాబు, కముటం శ్రీధర్, ప్రచార కార్యదర్శులు తోట నాగయ్య, ఆరుద్రపు శ్రీనివాస్, గుంజపొడుగు శ్రీనివాస్, దలువాయి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కొంతం శ్రీను, రావుల వెంకటేశ్వర్లు, గుండు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.





# పూర్వ విద్యార్థుల "అపూర్వ" ఆత్మీయ సమ్మేళనం.

## 56 సంవత్సరాలకు కలుసుకున్న 10వ తరగతి మిత్రులు.




**కేసముద్రం, ఫిబ్రవరి 22(నంది పత్రిక):** 10వ తరగతి పూర్తి చేసుకుని 56 సంవత్సరాలకు కలుసుకున్న అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 1969-70 వ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా సుమారు 22కు పైగా మిత్రులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. సుమారు 70, 80 సంవత్సరాల వయస్సులో తమ మిత్రులను కలుసుకోవడంతో అందరూ నాటి విద్యార్థులుగా మారి సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో పార్థసారథి, బిక్షపతి, రాజయ్య, పెరటి వెంకట్రాం నర్సయ్య, గంట శ్రీనివాస్ రెడ్డి, గంట ప్రభాకర్ రెడ్డి, గంగ పిచ్చిరెడ్డి, భానుమూర్తి, ప్రభాకర చారి, ఉమాదేవి, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, భాష, సుధాకర్ రెడ్డి, జూలియస్ సీజర్, మోహన్ రావు, పాపారావు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 23వ జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 23 నంది పత్రిక**

ఫిబ్రవరి 23వ తేదీ సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం



1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ( పి జి ఆర్ ఎస్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను వీవవనిశీయుఎ. ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు: విజయ్ ఎక్కడ్నించి పోటీ చేయాలో చెబుతున్న కార్యకర్తలు

తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ, 2026 అసెంబ్లీ ఎన్నికల కోసం తమ వ్యూహాలకు పదును పెడుతోంది. ఇందులో భాగంగా, పార్టీ అధ్యక్షుడు విజయ్ పెరంబూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కోరుతూ పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా తీర్మానం చేశాయి. ఉత్తర చెన్నైని రాబోయే రాజకీయ పోరుకు కేంద్రంగా మార్చాలన్న పార్టీ ఉద్దేశం దీని ద్వారా స్పష్టమవుతోంది. ఆదివారం చెన్నైలో జరిగిన పార్టీ సమావేశంలో టీవీకే ఎన్నికల ప్రచార నిర్వహణ కార్యదర్శి ఆదవ్ అర్జున ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పెరంబూరు నుంచి విజయ్ పోటీ చేయాలన్నది కార్యకర్తలందరి ఏకగ్రీవ అభిప్రాయమని ఆయన తెలిపారు. ఈ తీర్మానానికి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ మద్దతు తెలిపారు. కార్యకర్తల మనోభావాలను గౌరవిస్తామని, వారి ఆకాంక్షను దళపతి విజయ్‌కు తెలియజేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

డిమాండ్ వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ ఆదవ్ అర్జున కీలక వ్యాఖ్యలు చేశారు.

పేదరికం ఎక్కువగా, ప్రజల అవసరాలు అధికంగా ఉన్న నియోజకవర్గాల నుంచే పోటీ చేయాలన్నది తమ పార్టీ సిద్ధాంతమని, ఉత్తర చెన్నైలోని పరిస్థితులు దీనికి సరిగ్గా సరిపోతాయని అన్నారు. పెరంబూరు, కొళత్తూరు, లేదా ఆర్.కె. నగర్ వంటి ఉత్తర చెన్నై నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకే విజయ్ కూడా మొగ్గు చూపుతున్నారని ఆయన వెల్లడించారు.

## కుక్క నాకడంతో ఇన్ఫెక్షన్... కాళ్లు, చేతులు కోల్పోయిన మహిళ!

బ్రిటన్‌లో నివసిస్తున్న భారత సంతతి మహిళ జీవితంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది. ఎంతో ప్రేమగా పెంచుకుంటున్న కుక్క.. మహిళ గాయాన్ని నాకడంతో ఆమె సెప్సిస్ బారిన పడి, రెండు చేతులు, రెండు కాళ్లు కోల్పోవాల్సి వచ్చింది. ఈ హృదయ విదారక ఘటన పెంపుడు జంతువుల యజమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వివరాల్లోకి వెళితే, యూకేలోని వుల్వర్‌హాంప్టన్‌కు చెందిన మంజిత్ సంఘా (52) అనే మహిళ గత ఏడాది జూలైలో అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం సాయంత్రం పని నుంచి ఇంటికి వచ్చిన ఆమెకు అనారోగ్యంగా అనిపించగా, మరుసటి రోజు ఉదయానికి స్పృహ కోల్పోయారు. ఆమె చేతులు, కాళ్లు చల్లగా మారడం, పెదవులు నీలంగా మారడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఆమె భర్త కమల్‌జిత్ సంఘా బీబీసీకి వివరిస్తూ, "ఒక్క రోజులో అంతా మారిపోయింది. శనివారం కుక్కతో ఆడుకుంది, ఆదివారం పనికి వెళ్లింది, సోమవారానికి కోమాలోకి వెళ్లిపోయింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

# తిరుమల పర్యటనలో కేంద్ర మంత్రి చౌహాన్ తో మంత్రి అచ్చెన్నాయుడు భేటీ



**- వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమంపై సమగ్ర చర్చలు**

**- మైక్రో ఇరిగేషన్ నిధుల విడుదలపై విజ్ఞప్తి చేసిన మంత్రి అచ్చెన్న**

**- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

**తిరుమల, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22: నంది పత్రిక** కేంద్ర వ్యవసాయం & రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదివారం ఉదయం తిరుమలను సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యాంశాలపై చర్చించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమ కార్యక్రమాల అమలు, కేంద్ర పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై ఇరు మంత్రులు విస్తృతంగా అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో రైతులకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం, నిధులు మరియు వివిధ పథకాల అమలుపై మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతుల ఆదాయవృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సాగు ఖర్చుల తగ్గింపు దిశగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతోందని కొనియాడారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని ఇరు మంత్రులు ఆకాంక్షించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న మైక్రో ఇరిగేషన్ పథకానికి సంబంధించిన కేంద్ర వాటా నిధుల విడుదల అంశాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రస్తావించారు. రాష్ట్రంలో ఇప్పటికే అమలు చేసిన పథకాల కింద కేంద్ర వాటాగా మొత్తం ₹695 కోట్లు రావలసి ఉందని తెలిపారు. ఈ నెలలో కేవలం ₹50 కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, ఇంకా ₹645 కోట్లు విడుదల చేయాల్సి ఉందని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన కేంద్ర వాటా నిధులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కనీసం మరో ₹400 కోట్లు సెంట్రల్ షేర్ నిధులు విడుదల చేయవలసిందిగా కోరారు. ఈ నిధులను =ఖవ్రూణవీజ పథకం ద్వారా మంజూరు



చేయాలని మంత్రి అచ్చెన్న కోరారు. మైక్రో ఇరిగేషన్ విస్తరణ ద్వారా నీటి వనరుల సమర్థ వినియోగం, సాగు వ్యయాల తగ్గింపు, రైతుల ఆదాయవృద్ధి సాధ్యమవుతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు, త్వరితగతిన నిధుల విడుదలకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## సంతానం లేని దంపతులకు శుభవార్త చెప్పిన ఆళ్లగడ్డ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి హాస్పిటల్...

**కర్నూలు ఆదిత్య టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ద్వారా ఉచిత వైద్య శిబిరం**





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 22 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి హాస్పిటల్ (శివమ్మ హాస్పిటల్) నందు ఆదివారం సంతానం లేని దంపతుల కోసం ఉచిత మెగా వైద్య శిబిరంను ప్రత్యేకంగా నిర్వహించారు. కర్నూలు లోని ఆదిత్య టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ సౌజన్య హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ తిరుపాల్ రెడ్డి, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనీషా, డాక్టర్ శివ నాగేశ్వరమ్మ, వెంకటసుబ్బారెడ్డి ఆసుపత్రి ఎం.డి డాక్టర్ నరసింహారెడ్డి పాల్గొని దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకులు డాక్టర్ కే. తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు లేరని చింత ఇక వలదని తెలిపారు. సరైన శాస్త్రీయ పద్ధతి చికిత్స ద్వారా సంతానాన్ని పొందే అవకాశం తమ ఆసుపత్రి ద్వారా కల్పిస్తామన్నారు. దాదాపుగా 15 సంవత్సరాల నుండి ఆళ్లగడ్డలో మూడు నెలలకు ఒకసారి ఈ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు . తమ వద్ద దగ్గర ట్రీట్మెంట్ చేయించుకున్న వారందరికీ సంతాన భాగ్యం కలిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండి డాక్టర్ సారెడ్డి నరసింహారెడ్డి, డాక్టర్ యశ్వంత్ రెడ్డి, డాక్టర్ శివమ్మ, డా.హనీషా రెడ్డి, దాదాపుగా ఆళ్లగడ్డ చుట్టుపక్కల ప్రాంతాల వారు50 మంది పేషెంట్లు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 23 వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

**అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక**

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం**

**కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



**కర్నూలు , నంది పత్రిక....**ఈ నెల 23 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## బిటి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టిడిపి నేత మండ్రా.

**1.90 లక్షలతో కొనేటమపల్లె నుండి ర్యాలంపాడు వరకు బిటి రోడ్డు.**



**నందికొట్కూరు ఫిబ్రవరి 22 (నంది పత్రిక )** మండల పరిధిలోని కొనెటమ్మాపల్లె గ్రామంలో 1.90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు సర్పంచ్ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మండ్రా శివానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో సర్పంచ్ దామోదర్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి బాణాసంచ పేలుస్తూ ఎమ్మెల్యే గిత్త,టిడిపి నేత మండ్రా లకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొనేటమ్మ పల్లె నుండి ర్యాలంపాడు వరకు డి. యం. యఫ్ నిధుల 1 90 లక్షల తో బీటీ రోడ్ నిర్మాణ పనులకు ఏర్పాటుచేసిన శిలాఫలకాని ప్రత్యేక పూజలు అనంతరం వారు ప్రారంభించారు. బీటీ రోడ్ నిర్మాణ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని గుత్తేదారుని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కొట్కూరు సొసైటీ చైర్మన్ మద్దూరు హరిసర్వత్తమ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ మండల సురేంద్రనాథ్ రెడ్డి, నందికొట్కూరు పట్టణ టిడిపి కన్వీనర్ భాస్కర్ రెడ్డి, గ్రామా టిడిపి నాయకులు సత్యం రెడ్డి, రామచంద్రుడు, బూత్ ఇంచార్జ్ బొరెల్లి ప్రకాశం మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసిన దుర్గం బాలాజీ శర్మ



**కర్నూలు నంది పత్రిక....** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా దుర్గం బాలాజీ శర్మ కలిశారు . అనంతరం ఆయన బ్రాహ్మణుల విలువలను కాపా డాలని బ్రాహ్మణులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించాలని ఆయన ఆమెకు తెలియజేశారు. అనంతరం ఆమె కూటమి ప్రభుత్వంలో బ్రాహ్మణులకు పెద్దపీట వేసి వేస్తుందని ఆమె తెలియజేశారు. బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆమె తెలియజేశారు. అనంతరం ఆమెను శాలువాతో నందనపల్లి నివాసి దుర్గం బాలాజీ సన్మానించారు .

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫిబ్రవరి 23 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.

## ఈ ఎన్ టి పీజీల ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎడిఎంఈ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ...





**కర్నూలు నంది పత్రిక....**వైద్య విద్యలో స్కిల్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ నరసింహ అన్నారు. ఆదివారం కర్నూలు మెడికల్ కాలేజీ లోని స్కిల్ ల్యాబ్ యందు ఇఎన్ టి విభాగపు చాప్టర్ ఆద్వర్యం లో ఈ ఎన్ టి పీజీ లకు నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పీజీ లందరూ తన స్కిల్స్ ని అప్డేట్ చేసుకుంటూ నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని కోరారు. మానవ శరీరంలో చెవి ముక్కు గొంతు అన్నవి ప్రధాన భాగాలని ఇవి భాగం ముందు ముందు కాలంలో మరింతగా రాణిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర తెలంగాణ కర్ణాటక నుంచి దాదాపు 50 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ డాక్టర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇఎన్టీ ఏపీ స్టేట్ సర్జన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ బి జయప్రకాశ్ రెడ్డి కర్నూల్ డిస్టిక్ ప్రెసిడెంట్ డాక్టర్ మహేంద్ర కుమార్ సీనియర్ ఈఎన్టీ వైద్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సద్దల వారి వివాహ వేడుక.



**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో గల టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన సద్దల వీరారెడ్డి నారాయణమ్మ దంపతుల కుమారుడు చరణ్ కుమార్ రెడ్డి వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ప్రముఖులు జర్నలిస్టులు రాజకీయ నాయకులు ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కళ్యాణ మండపం కిక్కిరిసిపోయింది.. పెద్దల ఆశీస్సులు బంధుమిత్రుల దీవెనలు పంచభూతాల సాక్షిగా వధూవరులు మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు. వివాహ వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికి పలు రకాల వంటకాలు వడ్డించి ఆతిథ్యం కల్పించారు.

# కార్మిక రాజ్యమే ఏఐటీయూసీ లక్ష్యం

**కర్నూలు నంది పత్రిక.....** కర్నూల్ నగర ఎఐటిసి 21వ మహాసభ స్థానిక సిఆర్ భవన్ లో ఉదయం 11 గంటలకు జరిగింది ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి. వెంకటేష్,టి. రామాంజనేయులు రేణుక అధ్యక్ష వర్గంగా వ్యవహరించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ము నెప్ప జెండా ఆవిష్కరించి సభను ప్రారంభించడం జరిగింది. నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ గత నాలుగు సంవత్సరాల కార్యదర్శి రిపోర్ట్ మహాసభలో ఇవ్వడం జరిగింది. అనంతరం మహాసభలు ఉద్దేశించి ఎస్ మునియప్ప సిపిఐ జిల్లా సహకార దర్శి నక్కిలేని బాబు సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం మాట్లాడుతూ బ్రిటీష్ వాళ్ళ కాలంలోనే స్వసంత్రం కోసం పోరాటాలు చేసినటువంటి చరిత్ర కలిగినటువంటి ఏకైక జాతీయ కార్మిక సంఘం వారు కొనియాడారు. శ్రమదోపిడి లేని కార్మిక రాజ్య స్థాపన ఏఐటీయూసీ లక్ష్యమని వారు మాట్లాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలని సంఘటిత సంఘటిత రంగ కార్మికులకు యూనియన్లు ఏర్పాటు చేసి అనేక పోరాటాలు అశేష త్యాగాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించినటువంటి గొప్ప చరిత్ర కలిగినటువంటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అయితే కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం సంస్కరణలు పేరుతో దేశంలోని బడా పెట్టుబడిదారుల కోసం కార్పొరేట్ల అనుకూలం కోసం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోళ్లను తీసుకొని వచ్చి దేశ కార్మిక వర్గానికి యూనియన్ పెట్టుకునే హక్కు వేరే సారాల హక్కు ఉద్యోగ భద్రత సమ్మెకు హక్కును ప్రశ్నార్థకం చేశాయని 44 కార్మిక చట్టాల అమలు కోసం దేశంలో ఉన్నటువంటి కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ఆర్థిక విధానాల వలన దేశ సంపద కొల్లగొట్టు పడుతుందని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటుపవక్తులకు చెందుకు కుట్ర చేస్తున్నారని అందుకే ఏఐటిసిగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ రంగంలను కొనసాగించాలని విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని వారు కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాల డిమాండ్ చేశారు. దేశంలో పెరిగినటువంటి నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కార్మికులు కడుపునిండా తినేందుకు కనీస వేతనం 26 వేల రూపాయల అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకంలో పనిచేస్తున్నటువంటి ఆశ అంగన్వాడీ మధ్యాహ్న భోజనం లాంటి స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు చేయాలని కనీస వేతనాలు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు పిలుపునిచ్చారు మరియు అసంఘటిత రంగంలో ఉన్నటువంటి ఆటో కార్మికులకు అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు ఏర్పాటు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి విబిజి రాంజీ ఉపాధి పథకాన్ని రద్దు చేయాలని వాళ్లు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు నగరంలో ఉన్నటువంటి మెడికల్ మున్సిపల్ ఆర్టీసీ కార్మికుల సమస్యల కోసం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 11వ పిఆర్సి అమలు చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి డి ఏ అరియర్స్ను చెల్లించేందుకు, భువన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్లో ఉన్న క్లైమ్ లకి డబ్బులు విడుదల చేయాలని విజయ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ పనులు రద్దు చేయాలని డీజిల్ గ్యాస్ పెట్రోల్ ధరలు తగ్గించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగు భవిష్యత్ పోరాటాలకి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర నాయకులు పి రామకృష్ణారెడ్డి, ఆర్ కృష్ణారెడ్డి, నల్లన్న రంగనాయకులు రాము హనుమన్న ప్రణీత్ మాణిక్యం తిక్కన్న బీసీ రహిమాన్ ఏ ఈశ్వర్ గణేష్ నాగరాజు ఏవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొంగర శ్రీనివాసులు సి మహేష్ డి శ్రీనివాసరావు తదితరులు నాయకత్వం వహించారు అనంతరం కర్నూల్ నగర కమిటీకి నూతనంగా 15 మంది ఆఫీస్ వేర్లను 59 మంది సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అభివందనములతో, ఎస్.ము నెప్ప జిల్లా ప్రధాన




## నేడు ఇంటర్ ప్రధమ పరీక్షలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 22:** బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ పరీక్షలు సోమవారం నాటి నుండి జరగనున్నాయి. మొదటిరోజు 349 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తారని,ఇందుకు సంబంధించి కళాశాల యాజమాన్యం అన్ని ఏర్పాట్లను చేసింది. ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా జరిగేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా మురళీమోహన్ గౌడ్ వ్యవహరిస్తారని తెలుస్తోంది.

# అంతర్జాతీయ ఫిడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం.

**బహుమతులు అందజేసిన డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ**

**మొదటి మూడు స్థానాలలో నిలిచిన ఆర్నవ్ అగర్వాల్, రామనాథ్ బాలసుబ్రమణ్యం, మణి భారతి**

**రెండు రోజులపాటు జరిగిన టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, తెలుగు రాష్ట్రాల జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.**

**విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు,ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేసారు.**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 22 ( నంది పత్రిక ) ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో శని, ఆది వారాలలో నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో జరిగిన అంతర్జాతీయ ఫిడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన బహుమతి ప్రదానోత్సవం లో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి,



నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్ష కార్యదర్శులు శాంతినికేతన్ విద్యాసంస్థల సుధాకర్, నిమ్మకాయల సుధాకర్, నంద్యాల లయన్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ అతిథులుగా పాల్గొని వివిధ వయసు కేటగిరీలలో విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు, ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఉత్తరప్రదేశ్ కి చెందిన ఆర్నవ్ అగర్వాల్ 30 వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన తమిళనాడుకు చెందిన రామనాథ్ బాలసుబ్రమణ్యం 20వేల రూపాయలు, తృతీయ స్థానంలో నిలిచిన తమిళనాడుకు చెందిన మణి భారతి 15 వేల రూపాయల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని విద్యాసంస్థలను, తల్లిదండ్రులను కోరారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గెలిచినవారు నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో విజయాలు సాధించాలని, ఓటమి చెందిన వారు తమ పొరపాట్లను సరిదిద్దుకొని నిరంతర కృషిచేసి భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నంద్యాల జిల్లా క్రీడాభారతి అధ్యక్షులు సుధాకర్ మాట్లాడుతూ చెస్ క్రీడ పట్ల బాలలలో ఆసక్తి పెరగడం అభినందనీయమన్నారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామినేని పల్లె సర్పంచ్ నరసింహారెడ్డి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ ఆర్బిటర్ చంద్రమౌళి,చీఫ్ ఆర్బిటర్ ఫణి కుమార్,డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ మణికంఠ, కర్నూలు జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రకాశం జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, టోర్నమెంట్ నిర్వాహకురాలు సుజాత, ఎన్.ఆర్.జి చెస్ అకాడమీ వైస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, రామకృష్ణ పీజీ కళాశాల ప్రో టీమ్ సభ్యులు,క్రీడాకారులు, కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కుమార స్వామిని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నంది పత్రిక.... కేంద్ర భారీ పరిశ్రమలు మరియు ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమార స్వామిని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నూలు ఎయిర్పోర్టు కి చేరుకున్న మంత్రిని కలిసి స్వాగతం పలికారు...అనంతరం ఆయనను శాలువాతో సత్కరించిన ఎంపీ నాగరాజు, శ్రీ మల్లికార్జున భ్రమరాంబ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేశారు... ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు కు సహకరించాలని కేంద్ర మంత్రి కుమార స్వామిని ఎంపీ నాగరాజు కోరారు...

# యాగంటి దేవస్థానము కు రూ. 10116 విరాళం



బనగానపల్లె ఫిబ్రవరి 22నందిపత్రిక పాతపాడు గ్రామానికి చెందిన ఒంటెద్దు వెంకటరామిరెడ్డి . చంద్రకళావతి దంపతులు ఆదివారం యాగంటి ఉమామహేశ్వరులకు దేవస్థానమునకు రూ.10116 లు విరాళముగా అందజేశారు. ఆలయ ఈఓ పాండురంగా రెడ్డి మరియు చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి కి విరాళంను అందజేశారు. అర్చకులు వారి కుటుంబ క్షేమాభివృద్ధి కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు

# దేవుడితో వైసీపీ నీచ రాజకీయం






**హిందూ మనోభావాలను దెబ్బతీసిన జగన్ రెడ్డి**

**విలేకరుల సమావేశంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, గౌర వెంకటరెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్ , అభిరుచి మధు**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 22 ( నంది పత్రిక ) వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో పవిత్ర దేవాలయాలను, హిందూ ధర్మ సంప్రదాయాలను అపహాస్యం చేస్తూ అత్యంత నీచమైన రాజకీయాలకు పాల్పడిందని రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య, నందికొట్కూరు టిడిపి ఇంచార్జి గౌర వెంకట్ రెడ్డి, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు కూటమి నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం నంద్యాల జిల్లా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కలియుగ దైవం వేంకటేశ్వర స్వామివారి పరమ పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేసి భక్తుల విశ్వాసాలను దెబ్బతీశారని. టీటీడీ నిధులను ఇతర అవసరాలకు దారిమళ్ళించి, ఎన్నికల ప్రచారంలో లడ్డూలను కరపత్రాల్లా పంచిన చరిత్ర వైసీపీ నేతలదని . వీఐపీ బ్రేక్ దర్శనాలు, సేవా టిక్కెట్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుని కోట్లు గడించారని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 300 కు పైగా దేవాలయాలపై దాడులు జరిగాయని. రామతీర్థంలో రాములవారి విగ్రహం శిరస్సు ఖండన వంటి ఘటనలు జరిగినా, జగన్ రెడ్డి కనీసం స్పందించలేదు, దోషులను శిక్షించలేదన్నారు. అన్యమతస్థుడైన జగన్ రెడ్డి తిరుమలలో ఎలాంటి డిక్లరేషన్ ఇవ్వకుండా, శాస్త్రోక్తంగా సతీసమేతంగా కాకుండా ఒంటరిగా పట్టువస్త్రాలు సమర్పించి హిందూ సంప్రదాయాలను కాలరాశారని , టీటీడీలో అన్యమత నియామకాలు, ప్రచారాలు చేస్తూ తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించారని . స్వామివారి తలనీలాలను సైతం విదేశాలకు అక్రమంగా తరలించే స్థాయికి దిగజారారని అన్నారు. “దేవుడితో ఆటలాడినందుకే ప్రజలు జగన్ రెడ్డిని 11 సీట్లకు పరిమితం చేశారని ఇప్పటికైనా చేసిన తప్పులను ఒప్పుకుని దేవుడికి క్షమాపణ చెబితేనే అతనికి భవిష్యత్తు ఉంటుంది“ అని నేతలు హితవు పలికారు. శాసన మండలిలో దేవుడిని అవమానించడం వైసీపీ నేతల అహంకారానికి పరాకాష్ట అని వారు మండిపడ్డారు. ఈ సమావేశంలో టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పరీక్షలకు భయపడోద్దు

**-అత్యున్నత మార్కులు సాధించుటకు విద్యార్థులు కృషిచేయాలి**

**- ఎంఈఓ నాగరాజు**



కొత్తపల్లి - నంది పత్రిక: పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు భయపడోద్దు అని, పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించుటకు విద్యార్థులు కృషిచేయాలని ఎంఈఓ నాగరాజు సూచించారు. ఆదివారం 100 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ముందుగా విద్యార్థులకు ఆయా సబ్జెక్టులలో నిర్వహించిన పరీక్షల్లో సమాదానాలను సరిచూశారు. పబ్లిక్ పరీక్షలలో అత్యున్నత మార్కులు సాధించుటకు విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు సలహాలు ఇచ్చారు. పరీక్షలలో ఎక్కడెక్కడ తప్పు చేస్తారు అలాగే ఆ తప్పులు చేయకుండా సమాధానాలు ఏ ప్రశ్నకు ఎంత రాయాలి మొదలగు ఎన్నో విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల స్థాయికి తగ్గట్లు బోధన చేసి వందశాతం ఉత్తీర్ణత సాధించేలా పాటుపడాలన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి ఉత్తీర్ణులు అవ్వాలన్నారు.

# మహానంది దేవస్థానానికి 1.25 కోట్లు విరాళం



మహానంది ఫిబ్రవరి 22 (నంది పత్రిక):- మహానంది దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 55 గదుల వసతి సముదాయం నిర్మాణానికి ఎన్ఆర్ఐ సరోజిని వడ్లమూడి రూ.1 కోటి 25 లక్షల విరాళం ప్రకటించారు.వసతి సముదాయంలోని మొదటి అంతస్తు నిర్మాణం కోసం ఆమె తమ తల్లిదండ్రులు కీ.శే. వీరమాచినేని వీరరాఘవయ్య, కీ.శే. నాగ భూషణమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందజేయనున్నారు.ఈ క్రమంలో భాగంగా సరోజిని వడ్లమూడి రూ.65 లక్షల విలువైన చెక్కును ఆదివారం ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస రెడ్డికి అందజేశారు.ఈ విరాళం దేవస్థానం అభివృద్ధికి మరింత దోహదం చేయనుందని ఈవో తెలిపారు.అనంతరం దేవస్థాన అర్చకులు దాతకు వేదాశీర్వచనం నిర్వహించి, స్వామి అమ్మవారి శేషవస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ వై.మధు,సీనియర్ అసిస్టెంట్ జగదీష్,ఉప ప్రధాన అర్చకుడు శివ శంకరయ్య శర్మ, ముఖ్యఅర్చకుడు రాజామాణిక్య శర్మ,అర్చకుడు మణికంఠ శర్మ పాల్గొన్నారు.

## యూట్యూబర్ శ్రీనివాస్ హత్య కేసులో బిగ్ ట్విస్ట్..

రచయిత, యూట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ మృతి కేసు మిస్టరీని తెలంగాణ పోలీసులు ఛేదించారు. ఆర్థిక లావాదేవీల విషయంలో తేడాలు రావడంతో ఆయన స్నేహితుడే కిరాయి హంతకులతో ఈ దారుణానికి పాల్పడినట్టు తేల్చారు. ప్రమాదంగా చిత్రీకరించేందుకు మృతదేహంతో ఉన్న కారును జలాశయంలోకి తోసేసినట్టు నిర్ధారించారు. ఈ కేసుకు సంబంధించి శ్రీనివాస్ స్నేహితుడితో పాటు మరో ముగ్గురు కిరాయి హంతకులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# గుడిసె దగ్ధం ఆస్తి నష్టం తప్పిన పెను ప్రమాదం



సిరివెళ్ల(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల ఎస్సీ కాలనీలో ఒక గుడిసె దగ్ధం అయ్యింది. పెను ప్రమాదం తప్పింది. బాధిత కుటుంబ సభ్యులు తీవ్రంగా నష్టం చెవి చూశారు. కోటపాడు గ్రామంలోని బడి తల సుబ్బరాయుడు సుబ్బలక్ష్మిల నివసించే గుడిష ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల నిప్పు అంటుకొని అగ్నికి ఆహుతి అయ్యాయి. ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలి ఉంటే పెను ప్రమాదం జరిగేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పట్టి మంచం,టీవీ, గ్యాస్ సిలిండర్, నాలుగు తులాల బంగారం, బియ్యం టిక్కీలు మూడు రెండు లక్షల నగదు నష్టపోయామని బోరుణ విలపించారు. అధికారులు స్పందించి తక్షణమే బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు.



# గ్రామాల్లో మధ్యం అమ్మితే కఠిన చర్యలు

**- రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి**



కొత్తపల్లి - నంది పత్రిక: గ్రామాలలో అక్రమంగా మధ్యం అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మండలంలోని జి.వీరాపురం గ్రామంలో అనుమానితుల ఇళ్లల్లో ఎస్ఐ జయశేఖర్ తో కలిసి సోదాలు నిర్వహించారు. ముందుగా గ్రామంలోని వీధులవెంట కవాతూ నిర్వహించారు. సోదాలలో గ్రామానికి చెందిన లాజర్ అనే వ్యక్తి ఇంట్లో 20 క్వాటర్ బాటిల్లు లభ్యమయ్యాయని వాటిని సీజ్ చేసి వ్యక్తిపై కేసునమోదు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో ఎవ్వరైనా అక్రమంగా మధ్యం అమ్మితే వారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. వాటితో పాటు వేరే ఏమైనా అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే జైలుకు వెల్లక తప్పదని సూచించారు. శాంతియుతంగా ఉన్న గ్రామాలల్లో అల్లర్లు, గొడవలు, ఘర్షణలకు పాల్పడితే అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. గ్రామాలల్లో శాంతి యుత జీవితానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆయనతోపాటు ఏఎస్ఐఐ రామ్నాయక్, సిబ్బంది ఉన్నారు.



# అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు





**నంది పత్రిక గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో ప్రజల రక్షణ వారి భద్రత ప్రధాన లక్ష్యంగా మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ.... అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలో సోదాలు.... చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక... గడివేముల మండలం పెసరవాయి గ్రామ ప్రజల రక్షణ వారి భద్రతకు భరోసా కల్పించేందుకు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీస్ గారి ఆదేశాలమేరకు సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సూచనలతో నంద్యాల సబ్ డివిజన్ గడివేముల పోలీస్ స్టేషన్ అధికారి వారి సిబ్బంది పెసరవాయి గ్రామం లో నేటి తెల్లవారు జామున కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్ లో సరైన ధ్రువపత్రాలు లేని 5 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ నేరాలను ముందస్తుగా అరికట్టి ప్రజల రక్షణ వారి భద్రతకు పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించడం మాత్రమే కాకుండా ప్రతి ప్రాంతంలో పోలీసుల సాహిత్యం సుస్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించవచ్చునని లక్ష్యంతో ఈ సోదాలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు మరియు నేర చరిత్ర గలవారి ఇళ్లలో సోదాలు నిర్వహించడం జరిగిందని, రౌడీషీటర్లకు నేరచరిత్ర గల వారికి అక్కడే కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. నంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిల్ ను తనిఖీ చేసి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులపై జరిగే నేరాలు, బాల్యవివాహాలు మరియు సి .సి కెమెరాల ప్రాధాన్యత మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది.

# భూమిపైకి దూసుకొస్తున్న అతి పెద్ద ఆస్ట్రాయిడ్.



**మంత్రాలయం ఫిబ్రవరి22 (నందిదినపత్రిక ప్రతినిధి)** భవిష్యత్తులో మనభూమికి పొంచి ఉన్న అతిపెద్ద ముప్పు గురించి వింటే వెన్నులో వణుకు పుట్టక మానదు. అంతరిక్షం నుండి ఒకభారీ గండం దూసుకొస్తోందంటూ వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈచిత్రంలో పేర్కొన్న గణాంకాల ప్రకారం, ఆస్టరాయిడ్ 29075 రూపంలో భూమికి ఒకభారీ ప్రమాదం పొంచి ఉంది. ఇది కేవలం చిన్న రాయి కాదు, సుమారు 1.3 కిలోమీటర్ల వెడల్పు కలిగిన అత్యంత భారీ ఆస్టరాయిడ్.శాస్త్రవేత్తల అంచనాల ప్రకారం, 2880 సంవత్సరం మార్చి 16వ తేదీన ఈఆస్టరాయిడ్ భూమిని ఢీకొనే అవకాశం అత్యధికంగా ఉంది. అదే గనుక జరిగితే, అది సృష్టించే విధ్వంసం మామూలుగా ఉండదు. ఈఆస్టరాయిడ్ తాకిడి ఎంత భయంకరంగా ఉంటుందంటే, అమెరికాఅంత పెద్దదేశం లేదా అంతటి విశాలమైన భూభాగం క్షణాల్లో నాశనమైపోయే ప్రమాదం ఉంది. ఇది ఒక "మహా ప్రళయం" అని పిలవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. సాంకేతికత ఎంత ముందుకు వెళ్లినా,అంతరిక్షం నుండివచ్చే ఇటువంటి అనూహ్యమైన ముప్పులను అడ్డుకోవడం మానవ మాత్రులకుసాధ్యమా అనే ప్రశ్నలు తలెత్తుతూ ఉన్నాయి. అందుకే, ఈ చిత్రంలో చెప్పినట్లుగా, మన భూమిని ఆప్రమాదం నుండి కాపాడే శక్తి ఆదేవుడికే ఉందనే భావన ప్రతిఒక్కరిలో కలుగుతుంది. మానవాళి భవిష్యత్తుకు సంబంధించిన ఈసీరియస్ హెచ్చరికను, రాబోయే తరాలకు పొంచి ఉన్న ఈగండం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఇటువంటి విపత్తులు రాకుండా ఉండాలని కోరుకుందాం.

**శ్రీరాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతుల గురుపరంపర వివరాలు.**

**మంత్రాలయం పిబ్రవరి22 (నందిదినపత్రిక ప్రతినిధి)** గురుపరంపర వివరాలు. 1)శ్రీహంసనామక పరమాత్మ, 2)శ్రీచతుర్ముఖ బ్రహ్మదేవులు, 3)శ్రీసనకతీర్థులు, 4)శ్రీసనందన తీర్థులు 5)శ్రీసనత్కుమారతీర్థులు 6)శ్రీసనాతన తీర్థులు 7)శ్రీదుర్వాస తీర్థులు.
8)శ్రీజ్ఞాననిధితీర్థులు
9)శ్రీగరుడవాహనతీర్థులు
10)శ్రీకైవల్యతీర్థులు
11)శ్రీజ్ఞానేశతీర్థులు
12)శ్రీపరతీర్థులు
13)శ్రీసత్యప్రజ్ఞతీర్థులు
14)శ్రీప్రాజ్ఞతీర్థులు
15)శ్రీఅచ్యుతప్రేక్షకాచార్య తీర్థులు
16)శ్రీమద్వాచార్యులు
17)శ్రీపద్మనాభతీర్థులు
18)శ్రీనరహరితీర్థులు
19)శ్రీమాధవతీర్థులు
20)శ్రీమదక్షోభతీర్థులు
21)శ్రీజయతీర్థులు
22)శ్రీవాద్యాధిరాజతీర్థులు
23)శ్రీకవీంద్రతీర్థులు
24)శ్రీవాగీశతీర్థులు
25)శ్రీరామచంద్రతీర్థులు
26)శ్రీవిభుదేంద్రతీర్థులు
27)శ్రీజితామిత్రతీర్థులు
28)శ్రీరఘునందనతీర్థులు
29)శ్రీసురేంద్రతీర్థులు
30)శ్రీవిజయీంద్రతీర్థులు
31)శ్రీసుధీంద్రతీర్థులు
32)శ్రీరాఘవేంద్రతీర్థులు (శ్రీగురుసార్వభౌములు)
33)శ్రీయోగీంద్రతీర్థులు
34)శ్రీసూరీంద్రతీర్థులు
35)శ్రీసుమతీంద్రతీర్థులు
36)శ్రీఉపేంద్రతీర్థులు
37)శ్రీవాదీంద్రతీర్థులు
38)శ్రీవసుదేంద్రతీర్థులు
39)శ్రీవరదేంద్రతీర్థులు
40)శ్రీధీరేంద్రతీర్థులు
41)శ్రీభువనేంద్రతీర్థులు
42)శ్రీసుభోదేంద్రతీర్థులు
43)శ్రీసుజనేంద్రతీర్థులు
44)శ్రీసుజ్ఞానేంద్రతీర్థులు
45)శ్రీసుధర్మేంద్రతీర్థులు
46)శ్రీసుగుణేంద్రతీర్థులు
47)శ్రీసుప్రజ్ఞేంద్రతీర్థులు
48)శ్రీసుకృతీంద్రతీర్థులు
49)శ్రీసుసీలేంద్రతీర్థులు
50)శ్రీసువ్రతీంద్రతీర్థులు
51)శ్రీసుయమీంద్రతీర్థులు
52)శ్రీసుజయీంద్రతీర్థులు
53)శ్రీసుశమీంద్రతీర్థులు (నడిచేరాఘవేంద్రతీర్థులు)
54)శ్రీసయతీంద్రతీర్థులు.

# జాన్సీలక్ష్మిబాయి విశిష్టత



**మంత్రాలయం ఫిబ్రవరి22 (నందిదినపత్రిక ప్రతినిధి)** రాజసభలో ఆమె తండ్రికున్న ప్రాబల్యం వలన, మిగిలిన యువతులు, ఎవరైతే నిర్బంధం చేయబడి ఉంటారో, వాళ్ళ కంటే ఎక్కువ స్వాతంత్ర్యం ఈమెకు వుండేది. ఆమె సాయుధ దళం, గుర్రపుస్వారీ, విలు విద్యలలో ప్రావీణ్యం సంపాదించింది. అంతే కాకుండా తన స్నేహితురాళ్ళు అందరినీ చేర్చుకొని సభలో ఒక సైన్యాన్ని తయారు చేసింది. గంగాధర్రావు మరణించే సమయానికి డల్హౌసీ, భారత గవర్నర్ జనరల్ గా ఉన్నాడు. హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. దామోదర్ రావు రాజాకు రక్త సంబంధం కానందువలన అంటే దత్త సంబంధం కావున, ఈస్ట్ ఇండియా కంపనీ గవర్నర్ జెనరల్ లార్డ్ డెల్ హౌసి, సిద్ధాంతం ప్రకారం రావుకు సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని అతనిని నిరాకరించాడు. దాంతో లక్ష్మీ బాయి ఈస్ట్ఇండియాకంపెనీకి చెందిన ఒక న్యాయవాది రాబర్ట్ ఎల్లిస్ ను సంప్రదించి లండన్ న్యాయస్థానంలో దావా వేసింది. ఆన్యాయవాది కేసును చాలా చక్కగా వాదించినా లాభం లేక పోయింది. కేసును న్యాయ స్థానం కొట్టివేసింది. ఆంగ్లేయులకు రాణిమీద కక్ష కలిగింది. వారి రాజా భరణాలను స్వాధీనం చేసుకున్నారు. మార్చి1854 లో రాజు ఋణపడి ఉన్న 60 వేల రూపాయలను ఆమెకు లభించే పింఛను నుంచి తీసేసుకున్నారు. ఆమె తక్షణం ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళాల్సిందిగా ఆదేశించారు. కానీ రాణి అందుకు సమ్మతించలేదు. తాను ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళేది లేదని ప్రతిజ్ఞ పూనింది. గొప్ప తిరుగుబాటు మార్చు రాణి ఝాన్సీని ఇవ్వకూడదని నిశ్చయించు కొన్నది. ఆమె తన సైన్యాన్ని బలపర్చి, తమకు తాముగా వచ్చిన వాళ్ళను పోగుచేసి ఒక సేనను తయారుచేసింది. మహిళలకు కూడా యుద్ధ శిక్షణ ఇవ్వబడింది. యుద్ధ వీరులైన గులాం గాస్ ఖాన్, దోస్త్ ఖాన్, ఖుదాబక్ష్, లాలభు బక్షి, మోతీ బాయి, సుందర్ ముందర్, ఖాసి బాయి, దీవాన్ రఘునాథ్ సింగ్, దీవాన్ జవహర్ సింగ్ రాణి బలగంలో ఉన్నారు .1857లో స్వాతంత్ర్య పోరాటంమరణం

మార్చు.మహారాణి లక్ష్మి బాయి విగ్రహము, ఆగ్రా

ఆమె 1858 జూన్17న గ్వాలియర్ లో యుద్ధ సమయంలో తనఎనిమిదవ యుద్ధగుర్రంతో మరణించింది. అది గ్వాలియర్లోని ఫూల్ బాఘ్ దగ్గర కోతః-కి-సేరిలో జరిగింది. ఆమె యుద్ధ వీరులకు యుద్ధ బట్టలు తొడిగించి గ్వాలియర్ కోటను రక్షించటానికి యుద్ధానికి తీసుకెళ్ళింది. ఇది ఇప్పుడు ఉత్తర ప్రదేశ్లో ఉండే లక్నోకి పడమరగా 120 మైళ్ళ దూరంలో ఉంది. మూడు రోజుల తరువాత బ్రిటిష్ వాళ్ళు గ్వాలియర్ ను ఆక్రమించు కొన్నారు. గ్వాలియర్ యుద్ధనివేదిక ప్రకారం, గెనరల్ సర్ హుఘ్ రోస్ ఆమెని చాలా చెప్పు కోదగిన అందమైనది, తెలివైనది, పట్టుదల కలది అని తిరుగుబాటు నాయకులలో కెల్లా అతి భయంకరమైనదని వర్ణించారు. కాని, కొరతగా ఉన్న శవాన్ని గుర్తించి, అది రాణి అని నమ్మించారని, పరాక్రమ పటాలముగా చెప్పబడే ఆమె గ్వాలియర్ యుద్ధంలో చనిపోలేదని కెప్టన్ రీస్ నమ్మబడి, ఝాన్సీ మహారాణి బ్రతికే ఉందని బహిరంగంగా ప్రకటించాడు. ఆమె ఎక్కడైతే మరణించిందో అక్కడే అదే రోజు ఆమెకు అంత్య క్రియలు జరిగాయని నమ్మకం. ఆమె పరిచారికలలో ఒకరు అంత్యక్రియల సన్నాహాలకు సహాయ పడింది. ఆమెకున్న ధైర్యము, పరాక్రమము, వివేకము, భారతదేశంలో 19వ శతాబ్దములో మహిళలకున్న అధికారంపై ఆమెకున్న ముందుచూపు, ఆమెచేసిన త్యాగాలు ఆమెని స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రసిద్ధవ్యక్తిగా నిలిపాయి. ఝాన్సీ, గ్వాలియర్ లలో ఆమె గుర్తుగా కంచువిగ్రహాలను స్థాపించారు. రెండింటిలోను ఆమెగుర్రం పైన కూర్చున్నట్టు చిత్రీకరించారు. ఝాన్సీ అధికారం పోయిన కొన్ని రోజులకే ఆమె తండ్రి అయిన మోరోపంత్ తాంబేని పట్టు కొని ఉరితీసారు. .తన దత్త పుత్రుడైన దామోదర్ రావు, బ్రిటిష్ ప్రభుత్వం నుంచి భరణం ఇవ్వబడ్డాడు, కాని అతనెప్పుడు తమ పిత్రార్జితాన్ని అందుకోలేదు. అది రాణీగారి పెంపకం. ప్రాబల్యం మార్చు రాణి లక్ష్మిబాయి దేశీయ శూరురాలైంది, ఆమెను వీరనారికి ఒక గొప్ప ఉదాహరణగా చెప్పుకోవచ్చు. భారత దేశీయ సేనలో మొదటి మహిళాసమూహం, తయారు చేసినప్పుడు దానికి ఈమె పేరు పెట్టారు. అది న్యాయ మైనదని, వాళ్లకి ఆమె ఎప్పటికి శూరురాలుగా నిలిచిపోయింది.

# నూతన వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన. మాండ్ర, గిత్త



**జూపాడుబంగ్లా: ఫిబ్రవరి: 22 :(నంది పత్రిక)** మండల పరిధిలోని 80 బన్నూరు గ్రామంలో ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూర్ శాసనసభ్యులు గిత్త జయసూర్య హాజరయ్యారు. 80 బన్నూరు గ్రామంలో గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా పథకం కింద 43.10 లక్షల వ్యయంతో నిర్మించిన ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకును ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, సొసైటీ చైర్మన్ పిక్కిలి శ్రీనివాసులు, ఖాతా రమేష్ రెడ్డి, కట్ట పరమేశ్వర్ రెడ్డి, తర్తూరు రమణారెడ్డి, తర్తూరు దేవస్థాన కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మందడి దొరబాబు రెడ్డి, రవికుమార్ యాదవ్,చెంచు పుల్లన్న, తాటిపాడు కృష్ణారెడ్డి, లక్ష్మణ గౌడ్, ప్రభుత్వ అధికారులు, ఎంపీడీవో గోపికృష్ణ, డిప్యూటీ తహసిల్దార్ నాగన్న, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ నాగేంద్రబాబు, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# రాఘవుడి సన్నిధిలో కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామి

## దేశ మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద



**మంత్రాలయం న్యూస్:-** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని కేంద్ర భారీ పరిశ్రమలు ప్రభుత్వ సంస్థ శాఖా మంత్రి హెచ్ డి కుమారస్వామి, దేశ మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్ లు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొన్నారు. శ్రీ మఠం లో నిర్వహిస్తున్న శ్రీ గురు వైభవోత్సవాలకు హాజరు కావాలని పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆహ్వానం మేరకు ఆదివారం మంత్రాలయం చేరుకొని శ్రీ మఠం నిర్వహణలో ఉన్న అథిది గృహం లో బస చేశారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీ మఠం ఏఏఓ మాధవ శెట్టి మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు వెంకటేష్ జ్యోషి సురేష్ కోనాపూర్ అధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీ పతి ఆచార్ అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళవారం హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీ మఠంలో నిర్వహించిన వివిధ పూజా కార్యక్రమాల్లో రథోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీ మఠం ఆవరణంలోని యోగీంద్ర సభా మంథంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రాఘవేంద్రస్వామి మఠం, పీఠాధిపతుల గురించి ప్రశంసించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు ఆయనతో పాటు మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్, ఇతర వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులకు శేష వస్త్రం ఫల మంత్రాక్షతలు అందజేసి రాఘవేంద్ర అనుగ్రహ ప్రశస్తి అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం పీఠాధిపతుల పూర్వాశ్రమ అల్లుడు కౌశిక్ ఆచార్ ద్వారపాలక అనంత స్వామి రాఘవేంద్ర రావు ఇతర శ్రీ మఠం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. ప్రముఖులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సిఐ రామాంజులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అథిది గృహంలో ఎంపి ని కలిసిన టిడిపి శ్రేణులు



**మంత్రాలయం న్యూస్ :-** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన అనంతపురం ఎంపి అంబిక లక్ష్మి నారాయణ ను టిడిపి శ్రేణులు కలిసి శాలువలతో పూలమాలలు వేసి జ్ఞాపికను అందజేశారు. శనివారం స్వామి వారిని దర్శించుకున్న ఆయన్న టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి కుమారుడు యువ నాయకుడు ఎన్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం శ్రీ మఠం నిర్వహణలో ఉన్న శ్రీ పద్మనాభ తీర్థ అథిది గృహం లో కలుసుకున్నారు. తన తండ్రి టిడిపి ఇంచార్జ్ అందుబాటులో లేరని, ఉంటే ఆయనతో పాటు వచ్చేవారమని తెలిపి కుశల ప్రశ్నలు వేసుకొని పలుకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండలం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, కౌతలం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, పెద్దకడబూరు మండల అధ్యక్షుడు మల్లికార్జున, చావిడి వెంకటేష్, అరివిలి వీరేష్, కుంబులూరు చిన్న, టిడిపి పట్టణ ఇంచార్జీ వరదరాజులు, ఎంపిటిసి సభ్యులు మేకల వెంకటేష్ మంచాల సొసైటీ డైరెక్టర్లు డీసీసీ తిమ్మప్ప, చేపల నాగేష్, కలుదేవకుంట సొసైటీ డైరెక్టర్ మాలపల్లి లక్ష్మన్న,నాయకులు నాగేష్, చంద్ర, మల్లికార్జున ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహం తరువాత ఆమె పేరు లక్ష్మిబాయిగా మార్చబడింది.

వివాహం తరువాత ఆమె పేరు లక్ష్మిబాయిగా మార్చబడింది. సభలో ఆమె తండ్రికున్న ప్రాబల్యం వలన, మిగిలిన యువతులు, ఎవరైతే జెనన కి నిర్బంధం చేయబడి ఉంటారో, వాళ్ళకంటే ఎక్కువ స్వాతంత్ర్యం ఈమెకు వుండేది. ఆమె సాయుధ దళం, గుర్రపుస్వారీ, విలువిద్యలలో ప్రావీణ్యం సంపాదించింది. అంతే కాకుండా తన స్నేహితురాళ్ళందరినీ చేర్చుకొని సభలో ఒక సైన్యాన్ని తయారుచేసింది. గంగాధర్రావు మరణించే సమయానికి డల్హౌసీ, భారత గవర్నర్ జనరల్ గా ఉన్నాడు. హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. దామోదర్ రావు రాజా కు రక్త సంబంధం కానందువలన అంటే దత్త సంబంధం కావున, ఈస్ట్ ఇండియా కంపనీ గవర్నర్-జెనరల్ లార్డ్ డెల్ హౌసి, సిద్ధాంతం ప్రకారం రావు సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని అతనిని నిరాకరించాడు. దాంతో లక్ష్మీ బాయి ఈస్ట్ ఇండియా కంపెనీ కి చెందిన ఒక న్యాయవాది రాబర్ట్ ఎల్లిస్ ను సంప్రదించి లండన్ న్యాయస్థానంలో దావా వేసింది. ఆ న్యాయవాది కేసును చాలా చక్కగా వాదించినా లాభం లేకపోయింది. కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఆంగ్లేయులకు రాణి మీద కక్ష కలిగింది. వారి రాజాభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మార్చి 1854 లో రాజు ఋణపడి ఉన్న 60 వేల రూపాయలను ఆమెకు లభించే పింఛను నుంచి తీసేసుకున్నారు. ఆమె తక్షణం ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళాల్సిందిగా ఆదేశించారు. కానీ రాణి అందుకు సమ్మతించలేదు. తాను ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళేది లేదని ప్రతిజ్ఞ పూనింది.

**గొప్ప తిరుగుబాటు**

**మార్చు** రాణి ఝాన్సీ ని ఇవ్వకూడదని నిశ్చయించుకొన్నది. ఆమె తన సైన్యాన్ని బలపర్చి, తమకు తాముగా వచ్చిన వాళ్ళను పోగుచేసి ఒక సేనను తయారుచేసింది. మహిళలకు కూడా యుద్ధ శిక్షణ ఇవ్వబడింది. యుద్ధ వీరులైన గులాం గాస్ ఖాన్, దోస్త్ ఖాన్, ఖుదా బక్ష్, లాల భు బక్షి, మోతీ బాయి, సుందర్-ముందర్, ఖాసి బాయి, దీవాన్ రఘునాథ్ సింగ్, దీవాన్ జవహర్ సింగ్ రాణి బలగంలో ఉన్నారు .

**1857 స్వాతంత్ర్య పోరాటం**

**మరణం – మార్పు**

**మహారాణి లక్ష్మిబాయి విగ్రహము, ఆగ్రా**

ఆమె 1858 జూన్ 17 లో గ్వాలియర్ లో యుద్ధ సమయములో తన ఎనిమిదవ యుద్ధ గుర్రంతో మరణించింది. అది గ్వాలియర్లోని ఫూల్ బాఘ్ దగ్గర కోతః-కి-సేరిలో జరిగింది. ఆమె యుద్ధ వీరులకు యుద్ధ బట్టలు తొడిగించి గ్వాలియర్ కోటను రక్షించటానికి యుద్ధానికి తీసుకెళ్ళింది. ఇది ఇప్పుడు ఉత్తర ప్రదేశ్లో ఉండే లక్నోకి పడమరగా 120 మైళ్ళ దూరంలో ఉంది. మూడు రోజుల తరువాత బ్రిటిష్ వాళ్ళు గ్వాలియర్ ను ఆక్రమించుకొన్నారు. గ్వాలియర్ యుద్ధ నివేదిక ప్రకారం, గెనరల్ సర్ హుఘ్ రోస్ ఆమెని "చాలా చెప్పుకోదగిన అందమైనది, తెలివైనది, పట్టుదల కలది" అని "తిరుగుబాటు నాయకులలో కెల్లా అతి భయంకరమైనది" అని వర్ణించారు. కాని, కొరతగా ఉన్న శవాన్ని గుర్తించి, అది రాణి అని నమ్మించారని, " పరాక్రమ" పటాలముగా చెప్పబడే ఆమె గ్వాలియర్ యుద్ధంలో చనిపోలేదని కెప్టన్ రీస్ నమ్మబడి, "ఇదిరి ఝాన్సీ మహారాణి బ్రతికే ఉంది!" అని బహిరంగంగా ప్రకటించాడు.ఇ6ఇ ఆమె ఎక్కడైతే మరణిచిందో అక్కడే అదే రోజు ఆమెకు అంత్య క్రియలు జరిగాయని నమ్మకం. ఆమె పరిచారికలలో ఒకరు అంత్యక్రియల సన్నాహాలకు సహాయపడింది.

ఆమెకున్న ధైర్యము, పరాక్రమము, వివేకము, భారతదేశంలో 19 వ శతాబ్దములో మహిళలకున్న అధికారం పై ఆమెకున్న ముందుచూపు, ఆమె చేసిన త్యాగాలు ఆమెని స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలిపాయి. ఝాన్సీ, గ్వాలియర్ లలో ఆమె గుర్తుగా కంచు విగ్రహాలను స్థాపించారు. రెండింటిలోను ఆమె గుర్రం పైన కూర్చున్నట్టుగా చిత్రీకరించారు. ఝాన్సీ అధికారం పోయిన కొన్ని రోజులకే ఆమె తండ్రి అయిన మోరోపంత్ తాంబేని పట్టుకొని ఉరితీసారు. .తన దత్త పుత్రుడైన దామోదర్ రావు, బ్రిటిష్ ప్రభుత్వం నుంచి భరణం ఇవ్వబడ్డాడు, కాని అతనెప్పుడు తమ పిత్రార్జితాన్ని అందుకోలేదు. అది రాణీగారి పెంపకం

**ప్రాబల్యం**

**మార్పు**

రాణి లక్ష్మిబాయి దేశీయ శూరురలైంది, ఆమెను వీరనారి కి ఒక గొప్ప ఉదాహరణగా చెప్పుకోవచ్చు. భారత దేశీయ సేనలో మొదటి మహిళా సమూహమును, తయారు చేసినప్పుడు దానికి ఈమె పేరు పెట్టారు. భారత దేశ కవయిత్రి అయిన సుభద్ర కుమారి చౌహాన్ వీర రస శైలిలో ఆమె గురించి ఒక కవిత రచించారు. అది ఇప్పటికి భారత దేశ బడి పిల్లల చేత చెప్పబడుచున్నది.

1878 లో పుస్తకం ది హిస్టరీ ఆఫ్ ది ఇండియన్ మ్యూటిని పుస్తకం ప్రకారం కొలోనెల్ మల్లెసన్ చెప్పినదేంటంటే "...ఆమె ప్రజల నమ్మకం ప్రకారం ఆమె దౌర్జన్యంగా తిరుగుబాటులోకి రప్పించబడిందని ; అది న్యాయమైనదని; .....

వాళ్లకి ఆమె ఎప్పటికి శూరురాలు."7ఇ

# రాయలసీమ సింహం ఉయ్యాలవాడకు వినమ్ర నివాళి

## చరిత్రను స్మరించుకుంటూ యువతకు సందేశం ఇచ్చిన ఆత్మకూరు ఆర్టీవో ఎం. రాములు



**ఆత్మకూరు ఫిబ్రవరి 22 నంది పత్రిక:** రాయలసీమ గర్వకారణం, తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు ఉప రవాణా శాఖ కార్యాలయంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. రాములు మహావీరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎం. రాములు, దేశభక్తి అంటే కేవలం మాటల్లో కాకుండా కార్యాచరణలో ఉండాలని పేర్కొన్నారు.మన చరిత్రలో ఎన్నో గొప్ప త్యాగాలు దాగి ఉన్నాయి. వాటిని స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆ త్యాగాల నుంచి స్ఫూర్తి పొందడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాటం కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదని, అది భారత స్వాతంత్ర్యోద్యమానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. విదేశీ పాలనకు వ్యతిరేకంగా నిలబడి ప్రాణత్యాగం చేసిన ఆయన ధైర్యసాహసాలు నేటికీ ప్రతి భారతీయుని హృదయంలో సజీవంగా ఉన్నాయని కొనియాడారు. సేవాభావంతో ముందుకు ప్రభుత్వ సేవలో ఉన్న ప్రతి అధికారి ప్రజల పట్ల బాధ్యతతో, దేశభక్తి భావంతో పనిచేయాలని రాములు పిలుపునిచ్చారు. చరిత్రను గౌరవిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొని మహావీరుడికి ఘనంగా నివాళు లర్పించారు. చరిత్రను తెలుసుకున్నవారే భవిష్యత్తును నిర్మించగలరు అని రాములు సందేశం ఇచ్చారు.

# నేటి యువతరానికి ఆదర్శనీయులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి..!





**కడప చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 22 నంది పత్రిక :** ఆంగ్లేయుల పాలనపై మొదటి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తొలితరం స్వాతంత్ర్య వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం అని.. స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్, టూరిజం అధికారి సురేష్ కుమార్ లు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో టూరిజం & స్టెప్ శాఖల ఆధ్వర్యంలో.. స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సభా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్, టూరిజం అధికారి సురేష్ కుమార్ లు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితంలోని పలు అంశాలను వివరించారు. తన ప్రజల స్వేచ్ఛా జీవనాన్ని కోరుతూ.. బ్రిటిష్ పాలనను అంతమొందించేందుకు తన ప్రాణాలను త్యాగం చేసిన దేశభభక్తుడు, తొలితరం స్వాతంత్ర్య సమరయోధులు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేటి యువతరానికి ఆదర్శనీయం అన్నారు. నేటి యువతరానికి ఆదర్శ మూర్తి, ప్రాతః స్మరణీయుడు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 24-11-1806లో ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మండలం, రూపనగుడి గ్రామంలో జన్మించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 1847 ఫిబ్రవరి 22న బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, వీరమరణం పొందిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన కర్నూలు జిల్లాలోని ఉయ్యాలవాడ గ్రామానికి పాలెగాడు. నరసింహారెడ్డి తనకు రావలసిన భరణాన్ని ఇవ్వకపోవడంతో బ్రిటిష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి, అనేక పోరాటాలు చేశాడు. 1846 అక్టోబర్ 6న బ్రిటిష్ సైన్యం ఆయనను పట్టుకుని, 1847 ఫిబ్రవరి 22న ఉరి తీశారు. నరసింహారెడ్డి మరణానంతరం 100 సంవత్సరాలకు అంటే 1947 ఆగష్టు 15 వ తేదీన మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది. భారతీయులు స్వతంత్రులు, స్వేచ్ఛాజీవులు, శాంత స్వభావులు, సంస్కారవంతులు, ధైర్యశాలులు త్యాగమూర్తులు.. అయితే బానిసలు కారు, భారతీయులు అన్యాయాలను సహించరు అని చెప్పడానికి ప్రత్యక్ష సాక్ష్యం ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అన్నారు. భారతీయులు విప్లవ వీరులు, తత్వవేత్తలు, దేశభక్తి గలవారని, ఇచ్చిన మాటకు కట్టుబడేవారు అనడానికి ఆయన నిలువెత్తు నిదర్శనం అని వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## తమిళనాడు ప్రజలు బీజేపీకి సరైన సమాధానం చెబుతారు: ఉదయనిధి స్టాలిన్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, డీఎంకే యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి తమిళనాడు ప్రజలు గట్టి గుణపాఠం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కోయంబత్తూరు జిల్లా కనియూర్లో డీఎంకే యువజన విభాగం పశ్చిమ మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన, బీజేపీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో బీజేపీ ముఖానికి తమిళ ప్రజలు నలుపు రంగు పూసి, తగిన రాజకీయ సమాధానం ఇస్తారు" అని ఆయన వ్యాఖ్యానించడంతో పార్టీ కార్యకర్తల నుంచి పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పిస్తూ, ఆయన టీవీలో కనిపిస్తే చాలు ప్రజల్లో ఆందోళన మొదలవుతోందని ఉదయనిధి ఎద్దేవా చేశారు. గతంలో ఆకస్మికంగా ప్రకటించిన కరోనా లాక్డౌన్, పెద్ద నోట్ల రద్దు వంటి నిర్ణయాలు దేశవ్యాప్తంగా ప్రజల్లో భయాందోళనలు, తీవ్ర కష్టనష్టాలు సృష్టించాయని గుర్తుచేశారు. "ప్రజలకు ఇచ్చేది డీఎంకే ప్రభుత్వం అయితే, ప్రజల నుంచి డబ్బులు లాక్కునేది బీజేపీ ప్రభుత్వం" అని ఆయన ఆరోపించారు. ఇటీవల కారైకాల్లో పర్యటించిన అమిత్ షాను ఉద్దేశించి, "మీరు ఎన్ని రంగులు పూసుకున్నా, ఎన్నికల్లో తమిళ ప్రజలు మీ ముఖానికి నలుపు పూయడం ఖాయం" అని అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలకు, ప్రధాని మోదీకి తాము భయపడబోమని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. "మేం ఈడీకి భయపడం, మోదీకి భయపడం.

## ఈనెల 23వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పి జి ఆర్ ఎస్ మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ




**ఏలూరు, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి, 22 నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+వా) సేవలను సోమవారం 23.2.2026 వ తేదీన మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఫిబ్రవరి, 23 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతయాన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్: ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

## కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై స్పెషల్ పార్టీలతో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా...

### జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పడుతున్న పోలీసులు

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

**కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22: నంది పత్రిక** గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప టూ టౌన్ సి.ఐ జి.ప్రసాద రావు ఆధ్వర్యంలో కడప నగరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, జూదం, తదితర అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం అల్మాస్ పేట, ఖలీల్ నగర్, వక్కల పేట, సంగం పేట, సాయి పేట,మాసాపేట, యానాది కాలనీ,నకాష్, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో నిరంతరం కడప నగరంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని కడప డి.ఎస్.పి వెంకటేశ్వర్లు తెలిపారు.




## భర్త ఎల్.ఎల్.బి.. బీకాం భార్య.. రాజన్న సన్నిధిలో భిక్షాటన..

### - చదువుల 'సిరి' ఉన్నా.. విధి రాతలో 'భిక్షాటన':

### - వేములవాడ రాజన్న సన్నిధిలో కన్నీటి గాథ!

**హైదరాబాద్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22 నంది పత్రిక** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పుణ్యక్షేత్రం వేములవాడ.. ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ఆ రాజరాజేశ్వరుని సన్నిధిలో ఇప్పుడు ఒక దీన గాథ అందరినీ కంటతడి పెట్టిస్తోంది. కాన్వెంట్ చదువులు, ఉన్నత డిగ్రీలు ఉన్నా.. కాలం చేసిన గాయానికి ఆ దంపతులు నేడు యాచకులుగా మారారు.

**అనర్గళంగా ఇంగ్లీష్.. ఆశ్చర్యపోయిన అధికారులు!** వేములవాడ ఆలయ పరిసరాల్లో భిక్షాటన చేస్తున్న వారికి పోలీసులు, అధికారులు కలిసి ఇటీవల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ గుంపులో ఉన్న ఒక జంటను పలకరించిన అధికారులకు నోట మాట రాలేదు. వారు మాట్లాడుతున్న అనర్గళమైన ఇంగ్లీష్, వారి ఆహార్యం చూసి అవాక్కయ్యారు.

**భర్త జలంధర్ రెడ్డి: లా( ఎల్.ఎల్.బి) పూర్తి చేసిన విద్యావంతుడు.**

**భార్య శిరీష: బీకాం కంప్యూటర్స్ చదివిన పట్టభద్రురాలు.** కరీంనగర్కు చెందిన ఈ దంపతులు ఇక్కడికి ఎందుకు వచ్చారో తెలిస్తే ఎవరికైనా గుండె తరుక్కుపోతుంది. భార్య ఆరోగ్యం క్షీణించడంతో, ఆమెకు తోడుగా ఉంటూ.. రాజన్నే దిక్కని నమ్మి ఇక్కడికి వచ్చారు. చిన్న చిన్న పనులు చేసుకుంటూ, ఆ దేవుడి ప్రసాదంతోనే కడుపు నింపుకుంటున్నారు. నేటి కాలంలో చిన్న కారణాలకే విడిపోతున్న జంటల మధ్య.. భార్య కోసం సర్వం వదులుకుని అండగా నిలిచిన ఆ భర్త ప్రేమ చూసి అధికారులు సైతం భావోద్వేగానికి లోనయ్యారు.

**ఆస్తులున్నా.. ఆదరణ కరువైన వృద్ధులు** కేవలం ఈ దంపతులే కాదు.. అక్కడ సుమారు 100 మందికి పైగా యాచకులు ఉన్నారు. వారిలో అత్యధికులు వృద్ధులే. వారి గాథలు వింటే సమాజం ఎటు వెళ్తుందో అర్థం కావట్లేదు:కన్నపిల్లల వేధింపులు: కొందరు కొడుకులు, కోడళ్లు పెడుతున్న హింస భరించలేక ఇక్కడికి చేరారు. భయం నీడలో: ఇంటికి వెళ్తే పిల్లలు కొట్టి చంపుతారేమో అన్న భయంతో రాజన్నను ఆశ్రయించారు. దిక్కులేని స్థితి: "ఆస్తులు ఉన్నాయి, అంతస్తులు ఉన్నాయి.. కానీ మమ్మల్ని ప్రేమించే మనసున్న మనుషులు లేరు. అందుకే మా రాజన్నే మమ్మల్ని సాదుతున్నాడు" అంటూ ఆ వృద్ధులు బోరున విలపించడం అక్కడి వాతావరణాన్ని విషాదంలోకి నెట్టింది.

**అధికారుల భరోసా: "వేధించే వారిపై కఠిన చర్యలు"** ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ.. ఆలయ పరిసరాల్లో భిక్షాటన నిషేధమని, అయితే సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. "వృద్ధులను ఆదరించకుండా వీధుల్లోకి నెట్టే పిల్లలపై, వారిని వేధించే బంధువులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. కౌన్సిలింగ్ ద్వారా వారిని తిరిగి తమ ఇళ్లకు పంపేలా ప్రయత్నిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఉన్నత చదువులు చదివిన జలంధర్ రెడ్డి, శిరీషల కథ మన విద్యావ్యవస్థకు, సమాజానికి ఒక హెచ్చరిక. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం మనిషిని ఎంతటి స్థితికైనా దిగజార్చగలవని, కానీ ఆ కష్టాల్లోనూ వీడని వారి బంధం ఒక గొప్ప పాఠమని ఈ ఘటన నిరూపిస్తోంది.

# ఎగువ అహోబిలంలో వైభవంగా ధ్వజారోహణం





## సింహ వాహనం పై ఊరేగిన దేవదేవుడు జ్వాల నరసింహుడు దిగువ అహోబిలం లో ఉత్సవాలకు అంకురార్పణ

**, ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 22 నంది పత్రిక** : సుప్రసిద్ధ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలం లో అహోబిలం మఠం 46వ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రంగనాథ యతేంద్ర మహాదేశికన్ సమక్షంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా రెండో రోజైన ఆదివారం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామానుజన్ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు కిడంబి వేణుగోపాలన్ ధ్వజారోహణం కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవ మూర్తులైన జ్వాల నరసింహస్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ యావత్ ప్రపంచంలోనే భక్తులందరూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని ధ్వజపటాన్ని ఎగురవేయడం జరిగిందన్నారు. అనంతరం ఉత్సవ మూర్తులకు ఆలయ మాడ వీధుల కుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. సాయంత్రం బేరీతాటను వాయిస్తూ ఉత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ బేరిపూజ నిర్వహించారు. రాత్రి సింహ వాహనంపై శ్రీ జ్వాల నరసింహ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు.





# జిల్లాలో రేపటి నుంచి (సోమవారం) ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**రేపు ఉదయం 9 గంటలకు ప్రారంభంకానున్న ఇంటర్ పరీక్షలు -**

**జిల్లాలో మొత్తం 53 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**ప్రధమ, ద్వితీయ ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న 37,550 మంది అభ్యర్థులు**

**ఒక్క నిమిషం ఆలస్యమైతే పరీక్షా కేంద్రంలోకి అనుమతి నిరాకరణ**

**పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్ నిషేధం**

**పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ తో ప్రత్యేక నిఘా - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 22 నంది పత్రిక** జిల్లాలో సోమవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ఫైనల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు (ప్రభుత్వ దినములు మినహా) షెడ్యూల్ ప్రకారం పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరు అయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రం చేరుకోవాలని, మధ్యాహ్నం 12:00 గంటలకు పరీక్ష పూర్తయ్యే వరకు ఎవరిని బయటికి పంపడం జరగదని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 19,662 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరం 17,888 మంది మొత్తం 37,550 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. 53 పరీక్ష కేంద్రాలకు 53 మంది చీఫ్ సూపరింటెండెన్స్ ను, 53 మంది డిపార్ట్మెంట్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్స్, మూడు సిట్టింగ్ స్క్వాడ్స్, ముగ్గురు డిస్టిక్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్స్, స్టేట్ అబ్జర్వర్ ఒకరు పరీక్షలను పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్, స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్, తదితరు ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ తో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడ మాస్ కాపీయింగ్ జరగడానికి వీల్లేదని గట్టిగా హెచ్చరించారు. పరీక్ష కేంద్రాలలో త్రాగునీటిని, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష ప్రారంభమైన అరగంట వరకు, పూర్తి అవ్వడానికి అరగంట వరకు టాయిలెట్స్ కి వెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్షలు నిర్వహణలో ఏదైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.

# అహోబిలం పీఠాధిపతి ఆశీస్సులు అందుకున్న మాజీ ఎంపీ గంగుల



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 22 నంది పత్రిక** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలశీ లక్ష్మీ నరసింహ స్వామిని ఆదివారం నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఆయన రాకతో ఆలయ అర్చకులు అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదిరిన ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆయనను అర్చకులు వేదమంత్రాలు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే అహోబిలం మఠంలో 46వ పిఠాధిపతిని గంగుల ప్రతాపరెడ్డి దర్శించుకుని ఆయన ఆశీస్సులను పొందారు.



# మహిళా సమైక్య భవనానికి సర్పంచ్ భూమి పూజ

**మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**



**వెల్దండ ఫిబ్రవరి 22 ప్రతినిధి రామానుజన్** : నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం పరిధిలోని బైరాపూర్ గ్రామపంచాయితీలో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న మహిళ సంఘం భవనానికి సర్పంచ్ తిరుగుడు మంజుల రాజు యాదవ్ సమక్షంలో మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..మహిళా సమైక్య భవనాలు మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తలారి లక్ష్మీదేవి జంగయ్య, గ్రామ సర్పంచ్ మురారి చారి,వార్డు సభ్యులు గోరటి నరసింహ, కంఠం సంతోష, ఈరమ్మ, గుడ్లనరం రమేష్,గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు యాదమ్మ, కల్వ సునీత, నాయకులు నిరంజన్, శ్రీకాంత్, అమృతయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంక్

**ఇనుప చెవ్వలు తేలి కూల్చేందుకు సిద్ధం**



**వెల్దండ ఫిబ్రవరి 22 ప్రతినిధి రామానుజన్** ప్రభుత్వాలు పాలకులు మారుతూ వస్తున్నారే తప్ప మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో ఉన్న ఈ వాటర్ ట్యాంక్ దుస్థితి మాత్రం మారడం లేదు. దీనివల్ల ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అంటూ చుట్టుపక్కల కాలనీ వాళ్లు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. ఈ ట్యాంక్ నిర్మించి 20 ఏళ్లు గడిచాయని,దానిని తొలగించి దానిపని వేరే స్థానంలో నూతన ట్యాంక్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎక్కడ..?** గత ప్రభుత్వ లో డబ్బులు లు అప్పుడప్పుడు వచ్చి ట్యాంకులు పరిశీలించే వారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు గడుస్తున్న ఏ అధికారి కూడా ట్యాంకను సందర్శించలేదని ప్రజలు వాపోతున్నారు.

**కలెక్టర్ సారు మీరైనా దృష్టి పెడతారా..** శిథిలావస్థకు చేరిన పక్కనే మా గృహాలు ఉన్నాయని , ఈ ట్యాంకి నిర్మాణం కింద నుంచి మేము బయటకు వెళ్తామని, ఈ నీటి ట్యాంక్ కూలీ చుట్టు పక్కల ఉన్న గృహాలకు, ప్రజలకు ప్రమాదం జరగకముందే కలెక్టర్ స్పందించి దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోచమ్మ గడ్డ కాలనీ వాసులు కోరుతున్నారు.

# సీటు బెల్టు మా కోసం కాదు.. మీ కోసం



**వెల్దండ ఫిబ్రవరి 22 ప్రతినిధి రామాంజనేయులు** : వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని, సీటు బెల్టు మా కోసం కాదు మీకోసం మీ కుటుంబ సభ్యులకు సీటు బెల్టు పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని కల్వకుర్తి సీఐ నాగార్జున వాహనదారులకు సూచించారు. వెల్దండ మండలం కొట్ర తండా ప్రధాన కూడలిలో ఆదివారం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. కారులో వెళ్లేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకుని బైకులను నడపాలని సూచించారు. సీటు బెల్టు, హెల్మెట్ ఉంటే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

# ఆళ్లగడ్డలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 22 నంది పత్రిక** పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ కళాశాల వద్ద ఆదివారం ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్య, శేష శయనా రెడ్డి ఉపాధ్యాయ బృందశీ విశ్రాంతి సైనికుడు ఆదినారాయణ రెడ్డి తో కలిసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించి దేశ ప్రజల స్వాతంత్రం కోసం బ్రిటిష్ సైన్యంతో విప్లవ సాయదా తిరుగుబాటు పోరాటం చేసి బ్రిటిష్ వారి ఉరికొయ్యలను ముద్దాడి వీరమరణం పొందిన రేనాటి సూర్యుడు రాయలసీమ ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. భారత స్వతంత్ర పోరాటంలో చిరస్మనీయుడుగా భారతీయుల గుండెల్లో నిలిచిపోయి స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఆళ్లగడ్డలో స్థాపించి భావితరాలలో స్ఫూర్తిని నింపడమే వారికి ఘనమైన నివాళి అన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఐదో తరగతి ప్రవేశ పరీక్ష



**వెల్దండ ఫిబ్రవరి 22 ప్రతినిధి రామానుజన్** వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో గల కల్వకుర్తి ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఆదివారం ఉదయం 11 గంటలకు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించామని, ఈ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాఠశాల ప్రిన్సిపల్ సుమన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంటర్ కోడ్: 262308, ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు గాను మొత్తం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 324 మంది కాగా.. 298 మంది విద్యార్థులు హాజరయ్యారని, మిగతా 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, ప్రవేశ పరీక్షకు మొత్తం 91.97 శాతం విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షా నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టామని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా స్థానిక ఎస్సై కురుమూర్తి భద్రతా చర్యలు తీసుకున్నారని తెలిపారు.

## గాయపడినా వెనక్కి తగ్గలేదు..

జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు జరిపిన ఆపరేషన్‌లో 'టైసన్' అనే ఆర్మీ జాగిలం అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించింది. ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడినా వెనక్కి తగ్గకుండా, ముగ్గురు జైషే మహ్మద్ ఉగ్రవాదులను మట్టుబెట్టడంలో కీలక పాత్ర పోషించింది. కిష్టవాడ్ జిల్లా చత్రూ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కున్నారన్న సమాచారంతో స్పెషల్ ఫోర్సెస్ రంగంలోకి దిగింది. వారి స్థావరాన్ని గుర్తించేందుకు సైన్యంలోని 2 పారా యూనిట్‌కు చెందిన జర్మన్ షెపర్డ్ జాతి శునకం టైసన్‌ను ముందుగా పంపారు. కఠినమైన భూభాగంలోకి దూసుకెళ్లిన టైసన్‌పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ క్రమంలో దాని కాలికి బుల్లెట్ గాయమైనా, అది వెనుదిరగకుండా ముందుకు సాగింది.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ కొరకు పకాడి సురేష్ రూ. 5016/-విరాళం అందజేత



**వెల్దండ ఫిబ్రవరి 22 ప్రతినిధి రామానుజన్** బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో విగ్రహ ఆవిష్కరణకు అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా చల్లపల్లి గ్రామానికి చెందిన పకాడీ సురేష్ ం/శీ వెంకటయ్య గారు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు చందా రూ.5016/-రూపాయలు విరాళం కమిటీ సభ్యులు కొమ్ము రవి, పడాల పర్వతాలు, కొమ్ము పర్వతాల గార్ల ఆధ్వర్యంలో తనే మొదటి చందాను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, మరియు గ్రామ యువకులు సురేష్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో మనం ఎన్నో రకాల ఖర్చులు చేస్తూ ఉంటాం.. మానవజాతి మునగడకు.. సమాజంలో ప్రతి మనిషి గౌరవంగా, తలెత్తుకు తిరుగేలా, తన కుటుంబాన్ని మొత్తాన్ని వదులుకొని, భారతదేశంలో వేల సంవత్సరాలుగా అణిచివేతకు గురైన ప్రజలే తన కుటుంబం అనుకొని నిరంతరం ప్రజల కొరకు తన రక్తాన్నంత ధారవోశిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తన వంతుగా సహకరించినందుకు సంతోషంగా ఉందన్నారు.

# కాస్త సంస్కారం ఉండాలి!

ట్రిపుల్ ఎక్స్ సబ్బు పేరు గుర్తుందా? దుస్తులు ఉతకడానికి వాడే ఈ సబ్బు ఉత్పత్తిదారులు తమ ట్యాగ్ లైన్‌గా సంస్కారవంతమైన సబ్బు అని పెట్టుకున్నారు. ఉత్పత్తిదారులు ఈ ట్యాగ్ లైన్ ఎందుకు పెట్టుకున్నారో తెలియదు గానీ, తెలుగునాట రాజకీయాలను ఈ ట్రిపుల్ ఎక్స్ సబ్బుతో ఉతికితే సంస్కారం వస్తుందేమో అన్న ఆశ కలుగుతోంది. తెలుగు రాష్ట్రాలలో, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సంస్కారం పూర్తిగా కొరవడింది. మంచీ చెడూ అన్న తేడా లేకుండా ప్రతి దాన్నీ రాజకీయం చేస్తూ హద్దూపద్దూ లేని భాషను వినియోగిస్తున్నారు. రాజకీయ పార్టీల కోసం పనిచేస్తున్న పేటీయం బ్యాచ్‌లు చెలరేగిపోతున్నాయి. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటన సందర్భంగా, వైసీపీకి అనుబంధంగా పనిచేస్తున్న సోషల్ మీడియాతో పాటు పేటీఎం బ్యాచ్‌తో సృష్టించిన రచ్చ ఇందుకు నిదర్శనం. ప్రస్తుతం మన తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈవోగా పనిచేస్తున్న మైక్రోసాఫ్ట్‌ను బిల్ గేట్స్ ప్రారంభించారు. మూడు దశాబ్దాల క్రితం బిల్ గేట్స్‌ను కలుసుకోవడం మన రాజకీయ నాయకులు మహదవకాశంగా భావించేవారు. 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు అమెరికా పర్యటనలో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్‌ను కలవడానికి అష్టకష్టాలు పడ్డారు. మొత్తానికి ఆ సంస్థను ఎలాగోలా ఒప్పించి మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. అప్పట్లో ఢిల్లీ వచ్చిన బిల్ గేట్స్‌ను కలవడానికి చంద్రబాబు కష్టపడాల్సి వచ్చింది. ఆ తర్వాత క్రమంలో వయోభారం కారణంగా బిల్ గేట్స్ మైక్రోసాఫ్ట్ నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకొన్నారు. ఈ సంస్థ నాది, నా వారసులే దాన్ని నడుపుతారు అని మన దేశంలో లాగా ఆయన భావించలేదు. తన శేష జీవితాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించాలని నిర్ణయించుకున్నారు. బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో సేవలు అందించడం ప్రారంభించారు. వారెన్ బఫెట్‌తో కలసి ఫౌండేషన్‌కు తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు దానం చేశారు. ఇందులో ఆరు లక్షల కోట్లు బిల్ గేట్స్ వ్యక్తిగత సంపదే. ఆయన ఇప్పుడు వ్యాపారవేత్త కాదు, కేవలం సంఘ సేవకుడిగానే వ్యవహరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో సేవలు అందించాలన్న బృహత్తర ఆశయంతో సొంత ఆస్తిని వితరణ చేసిన బిల్ గేట్స్‌ను గౌరవించాలా? వద్దా? మన దేశంలో కూడా ఇప్పుడిప్పుడే అపర కుబేరులు కొందరు ట్రస్ట్‌లు ఏర్పాటు చేసి తమ సంపదలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. బిల్ గేట్స్ వంటి వారే వీరికి స్ఫూర్తి. ఇంత చరిత్ర ఉన్న బిల్ గేట్స్ నాలుగు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. అది కూడా మైక్రోసాఫ్ట్ ప్రతినిధిగా కాకుండా ఫౌండేషన్ ప్రతినిధిగా వైద్య రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు సహాయం చేయడానికి వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంజీవని ప్రాజెక్టుకు ఈ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇలాంటి బిల్ గేట్స్ పర్యటనపై వైసీపీ నాయకులు, ఆ పార్టీ కోసం పనిచేస్తున్న పేటీఎం బ్యాచ్ చేస్తున్న విమర్శలు కంపరం పుట్టిస్తున్నాయి. సహాయం చేయడం కోసం వచ్చిన వారిని తిట్టడాన్ని మించిన రోత రాజకీయం ఉంటుందా? జగన్మోహన్ రెడ్డికి గానీ, ఆయన మద్దతుదారులకు గానీ బిల్ గేట్స్ చేసిన అపకారం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే సమాధానం లభించదు. జగన్ రెడ్డి వంటి ఆర్థిక నేరాల అభియోగాలు ఎదుర్కొంటున్న వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే కలుసుకోవడానికి బిల్ గేట్స్ వంటి వ్యక్తి అంగీకరించేవారు కారు. అలాంటి స్థాయి ఆయనది. అయితే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బిల్ గేట్స్ పేరు కూడా ఉంది. మనుషులు అన్నాక కొందరిలో బలహీనతలు ఉండటం సహజం. ఈ బలహీనతలు వేర్వేరుగా ఉంటాయి. జగన్ రెడ్డికి సంపద పోగేసుకోవడం అనే బలహీనత ఉండటం వల్లనే కదా ఆయన అవినీతి ఆరోపణలపై విచారణ ఎదుర్కొంటున్నారు. సమాజంలో అత్యున్నత స్థానాలకు చేరుకున్న వారు కూడా ఇందుకు మినహాయింపు కాదు. రాజకీయ ప్రముఖులు, వ్యాపార దిగ్గజాలు ఈ జాబితాలో ఉన్నారు. వ్యక్తిగత బలహీనతలను అధిగమించలేకపోవడం వారి బలహీనత. నైతిక విలువలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే దేశాలలో వ్యక్తిగత బలహీనతలకు లొంగిపోయిన వారు భారీ మూల్యం చెల్లించుకున్నారు. ఈ క్రమంలోనే బిల్ గేట్స్ వైవాహిక జీవితం కూడా విచ్ఛిన్నమైంది. చేసిన తప్పులకు ఆయన తన భార్యకు, సమాజానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. మానసికంగా కృంగిపోతున్నారు. ఈ కారణంగానే ఢిల్లీలో జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సుకు ఆహ్వానం ఉన్నా ఆయన దూరంగా ఉండిపోయారు. అంటే జనంలోకి రావడానికి ఆయనకు ముఖం చెల్లడం లేదన్న మాట! నిజానికి బిల్ గేట్స్ చేసిన పని వల్ల సమాజానికి గానీ, దేశానికి గానీ నష్టం ఏమీ జరగలేదు. కేవలం నైతికతకు సంబంధించి తప్పటడుగులు వేశారు. అవినీతి, అక్రమాలకు పాల్పడలేదు. ప్రభుత్వ సంపదను దోచుకోలేదు. అంతేకాదు, ఆంధ్రప్రదేశ్‌కు గానీ, రాష్ట్ర ప్రజలకు గానీ బిల్ గేట్స్ చేసిన అన్యాయం కూడా ఏమీ లేదు. అయినా ఆయనను వైసీపీ గ్యాంగ్ తిట్టిపోయడానికి కారణం ఏమిటి? జగన్ రెడ్డికి బిల్ గేట్స్ రాజకీయ ప్రత్యర్థి కూడా కాదే! అయినా ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఆరోపణల కారణంగా వైసీపీ రెచ్చిపోయింది. పచ్చి బూతులు తిట్టారు. దీనికి అంతటికీ కారణం బిల్ గేట్స్‌కు విలువలు లేకపోవడం కాదు. ఆయన పర్యటన వల్ల చంద్రబాబుకు ఎక్కడ మంచి పేరు వస్తుందో అన్న కడుపు మంట ప్రధాన కారణం. నైతిక విలువలే ప్రాతిపదిక అయిన పక్షంలో మన దేశంలో ప్రజా జీవితంలో కొనసాగే నైతిక అర్హత అతి కొద్ది మందికి మాత్రమే ఉంటుంది. మన దేశంలో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఎంత మందిపై ఆర్థిక నేరాలు, క్రిమినల్ కేసులు నమోదు కాలేదు? అయినా ఏ పట్టింపూ లేకుండా వారంతా దర్జాగా పదవులు అనుభవిస్తున్నారు కదా? జైలుకు వెళ్లి రావడం ప్రత్యేక అర్హతగా మార్చుకోలేదా? ఆంధ్రప్రదేశ్‌లో బిల్ గేట్స్‌ను విమర్శించిన వైసీపీ గ్యాంగ్‌లో ఎంత మందికి ప్రజా జీవితంలో కొనసాగే నైతికత ఉంది? ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డికే ఆ అర్హత లేదు కదా? నెత్తిన డజనుకు పైగా కేసులు మోస్తున్న జగన్ రెడ్డి నీతులు చెబుతుంటే భరిస్తున్నాం కదా! తనపై నమోదైన అవినీతి కేసుల విచారణకు రాకుండా ఆయన ఎన్ని కుటిల ఎత్తులకు పాల్పడుతున్నారో చూస్తున్నాం. చివరికి సొంత బాబాయ్ హత్య కేసులో కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రక్తం పంచుకు పుట్టిన చెల్లిని సైతం ఆస్తి కోసం దూరం చేసుకున్న జగన్ రెడ్డి నాయకత్వంలోని పార్టీ, లక్షల కోట్ల సంపదను తృణప్రాయంగా భావించి దానధర్మాలు చేస్తున్న బిల్ గేట్స్‌ను విమర్శించడం దుస్సాహసమే అవుతుంది. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో మన దేశానికి చెందిన ఎంతో మంది పేర్లు ఉన్నాయి. వారి గురించి మాట్లాడే సాహసం చేయలేని వారు మన ప్రజలకు సహాయం చేద్దామని వచ్చిన వ్యక్తిని తిట్టిపోయడం వారి కుసంస్కారానికి నిదర్శనం కాదా? ఆంధ్రప్రదేశ్ దశా దిశా మార్చడానికి అందివచ్చిన ఏ అవకాశాన్నీ వదులుకోని చంద్రబాబు, ఈ క్రమంలోనే రాష్ట్రానికి వచ్చిన బిల్‌గేట్స్‌ను సాదరంగా ఆహ్వానించి గౌరవ మర్యాదలు కల్పించారు. ఏఐ ఆధారిత వ్యవసాయానికి, డిజిటల్ మ్యాపింగ్‌కు, రియల్ టైం గవర్నెన్స్‌కు సాంకేతిక సహకారం అందించడానికి బిల్ గేట్స్ వచ్చారు. ఈ విషయమై గేట్స్ ఫౌండేషన్ అందించే సహాయానికి, ఆయన వ్యక్తిగత జీవితానికి సంబంధం ఏమిటి? వ్యక్తిగత జీవితాలకు సంబంధించి ఎంత మంది వైసీపీ నాయకులు, కూటమి నాయకులపై ఆరోపణలు రాలేదు? వారి అనైతికతను పట్టించుకోని వారు అమెరికా పౌరుడైన బిల్ గేట్స్‌కు మాత్రమే నైతికత ఉండాలని అనుకోవడం ఏమిటి? ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్టుల కోసం బిల్ గేట్స్ రాలేదే? ఎవరితోనూ వ్యక్తిగత సంబంధాలు పెంచుకోవడానికి ఆయన రాలేదు. ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించాలన్న చంద్రబాబు అభ్యర్థన మేరకు మాత్రమే ఆయన వచ్చారు. ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా మొదలైన సంజీవని పథకం విజయవంతమైంది. ఈ ప్రాజెక్టు కింద తక్కువ ఖర్చుతో ప్రజలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన చికిత్స అందిస్తారు. ఇందుకోసం ఏఐని వినియోగిస్తున్నారు. గర్భిణులు, పిల్లల్లో పోషకాహార లోపాన్ని అరికట్టడం కోసం అంగన్‌వాడీ కేంద్రాలకు సహాయం చేస్తున్నారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌కు సహాయం చేస్తున్న వ్యక్తిని అతిథిగా గౌరవించకపోయినా ఫర్వాలేదు గానీ తిట్టిపోయడం ఏమిటి? బిల్‌గేట్స్ వంటి వారు సమాజ సేవకు పనికిరారు అనుకుంటే మన దేశంలో దాదాపు 95 శాతం మంది రాజకీయ నాయకులపై నిషేధమే విధించాలి. జగన్ రెడ్డి వంటి వారికి ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉంటుందా?

**ప్రత్యర్థులు.. శత్రువులు!** రాజకీయ ప్రత్యర్థులను శత్రువులుగా పరిగణించడం ప్రస్తుతం తెలుగునాట మొదలైన రాజకీయ సంస్కృతి. ఈ క్రమంలోనే రాజకీయ ప్రత్యర్థులను గౌరవించే వారిని కూడా శత్రువుగానే పరిగణిస్తున్నారు. ఈ కారణంగానే బిల్ గేట్స్‌ను కూడా జగన్ అండ్ కో తమ శత్రువుగా ప్రకటించుకున్నట్టుగా కనిపిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో చోటుచేసుకున్న వ్యవహారాలపై చాలా కాలం క్రితం అమెరికాలో ఆరోపణలు నమోదయ్యాయి. అంతెందుకు అదానీ సంస్థ తాము ఉత్పత్తి చేసే విద్యుత్తును ఆంధ్రప్రదేశ్‌లో విక్రయించడానికి 1,750 కోట్ల రూపాయలను లంచంగా ఇచ్చిందని అమెరికాలో కేసు నమోదు కాలేదా? ఆ లంచాల వ్యవహారం జరిగినప్పుడు జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు కదా? బిల్ గేట్స్ నేరస్థుడే అయితే, జగన్ రెడ్డిని మించిన నేరస్థుడైతే కాదు కదా? చంద్రబాబును విమర్శించడం వేరు. రాష్ట్రానికి సహాయం చేయడానికి వచ్చిన వ్యక్తిని విమర్శించడం వేరు అన్న ఇంగితం కూడా లేకపోతే ఎలా? ఇలాంటి దిక్కుమాలిన సలహాలు, సూచనలు ఎవరిస్తారో తెలియదు. రాష్ట్రానికి వెయ్యికోట్ల రూపాయల వరకు ఫౌండేషన్ తరఫున సహాయం చేస్తున్న బిల్ గేట్స్ ఎవరి జేబులూ కొట్టడానికి రాలేదు. ప్రజల జేబులు కొడుతున్న వారిని నెత్తిన పెట్టుకొని, సహాయం చేయడానికి వచ్చిన వారిని దూషించడం ఏమిటి? వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆరోపణలను పక్కన పెడితే, బిల్ గేట్స్ పక్కన నిలబడటానికి జగన్ అండ్ కోకు అర్హత ఉంటుందా? గేట్స్ పర్యటన సందర్భంగా టీకి, సమోసాలకు, భోజనాలకు ఎంత ఖర్చు చేశారో వివరాలు వెల్లడించాలని కోరడం రోతగా ఉంది. ఇలాంటి చెత్త మాటలకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పనిగట్టుకొని దళితులను వాడుకోవడం గమనార్హం. బిల్ గేట్స్ అపాయింట్‌మెంట్ కూడా పొందలేని వారు చవకబారు విమర్శలు చేయడం వల్ల నష్టపోయేది రాష్ట్ర ప్రజలే. రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలను కూడా చంద్రబాబు వ్యక్తిగత వ్యవహారాలుగా పరిగణించడం వల్ల ప్రస్తుత దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో చేపడుతున్న ప్రయోగాలు విజయవంతమైతే ప్రపంచ దేశాలలో అమలు చేయవచ్చునని బిల్ గేట్స్ భావిస్తున్నారు. ఈ అభిప్రాయానికి కూడా విపరీతార్థాలు తీస్తూ నల్లజెండాలు పట్టుకోవడం వారి మనో వికారాలకు అద్దం పడుతోంది. చంద్రబాబును 'హలో ఫ్రెండ్' అని సంబోధించడం వల్ల బిల్ గేట్స్‌పై కొందరిలో అకారణంగా వ్యతిరేకత పెరుగుతున్నట్టుగా ఉంది. ఇదే జగన్ రెడ్డి తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇంటింటా సత్య నాదెళ్లను తయారు చేస్తానని చెప్పుకొన్నారు. బిల్ గేట్స్ నెలకొల్పిన మైక్రోసాఫ్ట్ లేకపోతే సత్య నాదెళ్ల గురించి జగన్ రెడ్డి ప్రస్తావించగలిగేవారా? ఏ అంశాన్ని రాజకీయంగా చూడాలి.. ఏ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలన్న విచక్షణ లేకపోవడం శోచనీయం. రాజకీయాలు ఇంత దరిద్రంగా మారడం మహా విషాదం. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జగన్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే. దురదృష్టవశాత్తు వారి మధ్య శత్రుత్వం ఏర్పడింది. ఈ ఇరువురికీ అభిమానులు ఎలా ఉంటారో వ్యతిరేకులూ అలాగే ఉంటారు. ఇద్దరి మధ్యా నెలకొన్న శత్రుత్వం వారిని అభిమానించే వారినీ ఆవహిస్తోంది. ఫలితంగానే బిల్ గేట్స్ వంటి వారు కూడా కొందరికి శత్రువులు అవుతున్నారు. విమర్శలు, దూషణలు ఇప్పుడు చంద్రబాబుజగన్‌రెడ్డికి మాత్రమే పరిమితం కాకుండా వారి మద్దతుదారులకు కూడా వ్యాపిస్తున్నాయి. ఇందుకు సోషల్ మీడియా వేదిక అవుతోంది. స్వేచ్ఛ ఉంది కదా అని హద్దులు మీరి విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బిల్ గేట్స్ ముడి సరుకు అయ్యారు.

**లాజిక్ ఏదీ.. ఎక్కడ?** బిల్ గేట్స్ పర్యటన నుంచి ప్రజల దృష్టి మళ్లించడం కోసం చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ ఉత్పత్తులను వివాదంలోకి లాగే ప్రయత్నం చేస్తున్నారు జగన్. మూడున్నర దశాబ్దాల క్రితం నాలుగు కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభమైన హెరిటేజ్ సంస్థ విలువ ఇప్పుడు నాలుగు వేల కోట్లకు చేరింది. ఇది ఒక్కరోజులో సాధ్యం కాలేదు. 35 ఏళ్ల పాటు ఆ కుటుంబం పడిన శ్రమ అందుకు కారణం. తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా కావడానికి జగన్ రెడ్డి హయాంలో నెయ్యి సేకరణకు సంబంధించిన నిబంధనలను సడలించడమే ప్రధాన కారణం అన్నది నిర్వివాదాంశం. తాడూ బొంగరం లేని కంపెనీలకు కూడా టెండర్ దాఖలు చేసే అవకాశం కల్పించారు. నాణ్యతకు పెద్ద పీట వేయాల్సింది పోయి ధరకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ప్రస్తుత దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. అమెరికా వంటి దేశాల్లో అంచనా వ్యయం కంటే తక్కువకు టెండర్లు వేసే కంపెనీలను పరిగణనలోకి తీసుకోరు. కారణం, నాణ్యత దెబ్బతింటుందని! తిరుమల ప్రసాదం విషయంలో కూడా ఇదే విధానాన్ని అనుసరించి ఉంటే లడ్డూ ప్రాశస్త్యం దెబ్బతిని ఉండేది కాదు కదా? గతంతో పోల్చితే తిరుమల లడ్డూ నాణ్యత రానురాను తగ్గిపోయింది. ఒకప్పుడు లడ్డూ ఉన్న ప్రాంతం సువాసనలతో నిండిపోయేది. అలా సువాసనలు వెదజల్లకపోవడానికి కారణం, ధరలకు ప్రాధాన్యమిచ్చి నాణ్యత విషయంలో రాజీపడటమే! జగన్ రెడ్డి హయాంలో ఈ విషయంలో నిబంధనలను సడలించడం వల్లే భోలే బాబా వంటి సంస్థలు రంగ ప్రవేశం చేయగలిగాయి. ఈ విషయమై భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో తటస్థులుగా, మేధావులుగా చెప్పుకొనే కొంత మంది జగన్‌కు అనుకూలంగా రంగంలోకి దిగారు. అయినా డ్యామేజ్ కంట్రోల్ కాకపోవడంతో జగన్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థను వివాదంలోకి లాగారు. తిరుమలకు నెయ్యి సరఫరా టెండర్లలో పాల్గొన్న సంస్థలలో ఒకటైన ఇందాపూర్ డెయిరీలో సౌకర్యాలను హెరిటేజ్ సంస్థ వాడుకుందని చెబుతూ, హెరిటేజ్ ఉత్పత్తులు కూడా నాణ్యమైనవి కావనే అర్థం వచ్చేలా జగన్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఇందుకు ప్రతిఫలంగా ఇందాపూర్ డెయిరీ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం అధిక ధరకు నెయ్యి కొనుగోలు చేసేలా వెసులుబాటు కల్పిస్తున్నదని కూడా ఆరోపించారు. ఈ ఆరోపణలకు ఆ సంస్థ సమాధానం చెప్పుకొంటుంది గానీ, ఈ సందర్భంగా జగన్ రెడ్డి ప్రస్తావిస్తున్న అంశాలలో లాజిక్ లేదు. అంతర్జాతీయంగా పేరొందిన బ్రాండెడ్ కంపెనీలు కూడా తమ ఉత్పత్తుల కోసం వివిధ ప్రదేశాలలోని సదుపాయాలను వినియోగించుకుంటున్నాయి. ఉదాహరణకు, పోలో బ్రాండ్ దుస్తులను ఉమ్మడి మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లోని టైలర్స్ కుడతారు. తమ బ్రాండ్‌కు అనుగుణంగా వస్త్రాలకు దారాన్ని పోలో కంపెనీయే సరఫరా చేస్తుంది. నాణ్యత విషయంలో రాజీ పడకుండా నర్సాపూర్‌లోని టైలర్ల సేవలను పోలో కంపెనీ వాడుకుంటోంది. విక్టోరియా సీక్రెట్ వంటి మహిళల లోదుస్తుల తయారీ బ్రాండ్ కంపెనీ కూడా విశాఖపట్నంలోని అచ్యుతాపురం అపరెల్ సిటీలో తమ ఉత్పత్తులను కుట్టిస్తుంది. హెరిటేజ్ కూడా ఇదే విధంగా ఇందాపూర్ డెయిరీలోని సౌకర్యాలను వాడుకొని ఉండవచ్చు.

**..కొన్ని సరదాలు వదులుకోవాల్సిందే!** ఈ విషయం అలా ఉంచితే, విలేఖరుల సమావేశంలో మంత్రి లోకేశ్ గురించి జగన్ రెడ్డి చెప్పిన ఒక మాట నాకు నచ్చింది. ఏ ఉద్దేశంతో జగన్ రెడ్డి మంత్రి లోకేశ్‌ను విమర్శించారో తెలియదు గానీ ఆయన చెప్పిన దాంట్లో పాయింట్ ఉంది. 'క్రికెట్ మ్యాచ్‌లను తిలకించడానికి లోకేశ్ విదేశాలకు వెళ్లడం ఎందుకు? ఇంట్లో కూర్చొని టీవీలో వీక్షించవచ్చు కదా' అన్న ఆయన మాటల్లో అర్థం ఉంది. లోకేశ్ ఇటీవలి కాలంలో దుబాయ్, ముంబై, కొలంబోలో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లకు వెళ్లారు. ఇలా వెళ్లడం వల్ల జరిగిన నష్టం కంటే ఎంపీ సానా సతీశ్ ఆయన పక్కన ఉండటం వల్ల ఎక్కువ నష్టం జరిగింది. ఎవరైనా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే వ్యక్తిగత సరదాలు, అలవాట్లను వదులుకోవాలి. ఒకటి కావాలంటే ఒకటి వదులుకోవాలని అందుకే అంటారు. రాజకీయాలలో ఉన్నవారికి ఇది మరింత ఎక్కువగా వర్తిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునే తీసుకుందాం. ఆయన వ్యక్తిగత సరదాలు, విలాసాలు అన్నింటినీ వదులుకున్నారు. లోకేశ్ కూడా రాజకీయాలలో మరింత ప్రజాదరణ చూరగొనాలనుకుంటే తండ్రిని ఎంతో కొంత ఆదర్శంగా తీసుకోవాలి. మన చుట్టూ ఉన్న వారిని బట్టి ప్రజలు మనల్ని అంచనా వేస్తారన్న వాస్తవాన్ని కూడా లోకేశ్ గ్రహించాలి.

సోషల్ మీడియాలో కనిపిస్తున్న ఫొటోలు అన్నింటిలో లోకేశ్ పక్కన సానా సతీశ్ ఉండటం వల్ల క్రికెట్ మ్యాచ్ తిలకించడానికి వెళ్లడం కన్నా ఆయన పక్కనే ఉండటం వల్ల ఎక్కువ నష్టం జరిగింది. రాజకీయాలలో ఇప్పుడిప్పుడే గుర్తింపు పొందుతున్న లోకేశ్ ఇలాంటి విషయాల్లో మరింత జాగ్రత్త తీసుకుంటే ఆయనకే మంచిది. జగన్ రెడ్డి అన్నారని కాదు గానీ, క్రికెట్ మ్యాచ్ చూడ్డానికి మంత్రిగా ఉండి విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. సొంత ఖర్చులతో వెళ్లారా? ప్రభుత్వ ఖర్చుతో వెళ్లారా? అని కాదు, చంద్రబాబు తదనంతరం తెలుగుదేశం పార్టీకి నాయకత్వం వహించాలనుకుంటున్న వ్యక్తిగా లోకేశ్ కొన్ని సరదాలను వదులుకోవాల్సిందే. రాజకీయ ప్రత్యర్థులకు తనను విమర్శించే అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఆయనకే మంచిది. ప్రత్యర్థులకు కాలు అందిస్తే పట్టుకోకుండా ఉంటారా? **కాలమే నిర్ణయిస్తుంది!** ఇక తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'లో ఓట్ల శాతం విషయమై పొరపాటు దొర్లింది. బీఆర్‌ఎస్, బీజేపీకి వచ్చిన ఓట్ల శాతం తారుమారు అయింది.

## బీసీ రిజర్వేషన్ల కోసం జాతీయస్థాయిలో మద్దతు కూడా కడతాం.

### బీసీ రిజర్వేషన్లపై పాలకుల నిర్ణయం తీసుకోక తప్పని పరిస్థితి.
### రాష్ట్రంలో ఇప్పటికే మొదలైన బీసీ ఉద్యమం.
### బీసీ వాదం ఎత్తుకుంటేనే రాజకీయ పార్టీలకు మనగడ.
### లేకుంటే ఆ పార్టీలు ప్రశ్నార్థకమే.



హైదరాబాద్, బీసీ రిజర్వేషన్ల కోసం జాతీయ స్థాయిలో మద్దతు కూడా కడతామని బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఎంపీ ఆర్ కృష్ణయ్య స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లపై పాలకులు నిర్ణయం తీసుకోక తప్పని పరిస్థితి నెలకొందని కామెంట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ అమలు కానందున రాష్ట్రంలో ఇప్పటికే బీసీ ఉద్యమం మొదలైందని బిసి వాదం ఎత్తుకుంటేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుందని పేర్కొన్నారు. లేకుంటే ప్రజాస్వామ్యంలో ఆ పార్టీలకు ప్రశ్నార్థకమే అవుతుందని హెచ్చరించారు. ఆదివారం విద్యానగర్ బీసీ భవన్ లో సి.రాజేందర్ అధ్యక్షతన బీసీ జాతీయ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ హాజరై నేషనల్ బీసీ యూత్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులుగా కిషోర్ యాదవ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. హామీ ఇచ్చి అమలు చేయకుండా బీసీలను బీసీ వాదాన్ని కాంగ్రెస్ పార్టీ దూరం చేసుకుంటుందని చెప్పారు. మాటలకు మాత్రం బీసీ రిజర్వేషన్లను అని చెప్పుకుంటూ ఎన్నికల్లో సమయంలో రిజర్వేషన్లు అంశాన్ని దాటవేస్తూ ఎన్నికలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఏ ఎన్నికల నిర్వహించిన బీసీ వాదం బీసీలే అత్యధికంగా గెలుస్తున్నప్పటికీ రిజర్వేషన్లు అమలు చేయడంలో ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్, బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా పోరాటం చేస్తామని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ మాట్లాడుతూ జనాభా పరంగా అత్యధికంగా ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ ఆర్థిక పారిశ్రామికంగా బీసీ యూత్ వెనకబడి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి కారణం పాలకులేనని విమర్శించారు.నేషనల్ బీసీ యూత్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కిషోర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అంశంపై ఢిల్లీ కేంద్రంగా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన మర్రి శశిధర్ రెడ్డి .



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రత పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, మర్రి శశిధర్ రెడ్డి నేడు రాష్ట్ర డీజీపీకి లేఖ రాశారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే కార్యకలాపాలపై ఆరోపణలు ఎదుర్కొన్న , అక్టం అలీ మహ్మద్ అలియాస్ అబూ ఐమల్ ముఖ్యమంత్రి సమీప వర్గాల్లో సంచరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అబూ ఐమల్ పాస్‌పోర్ట్ రద్దు అంశంపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేసిందని. ఇంటెలిజెన్స్ నివేదికల ఆధారంగా దేశ సార్వభౌమత్వానికి విరుద్ధమైన కార్యకలాపాల ఆరోపణలు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. ఆయుధాలు , విదేశీయుల చట్టం తదితర కేసులు నమోదైన వ్యక్తి ముఖ్యమంత్రి కి సమీపంగా ఉండటం భద్రతా ప్రమాణాలపై అనుమానాలు రేకిస్తుంది అని అన్నారు. 2019లో ఫహీం ఖురేషీ ద్వారా పరిచయం ఏర్పడిందని, ప్రస్తుతం సీఎం కార్యాలయం , మైనారిటీ సంక్షేమ శాఖలో అతనికి ప్రభావం ఉందన్న ప్రచారం ఉందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ మీడియా విభాగంలో జీవిత సాఫల్య పురస్కారం అందజేయడం కూడా సందేహాలకు తావిస్తున్నదన్నారు.ఈ వ్యవహారంపై సమగ్ర భద్రతా సమీక్ష నిర్వహించి, సంబంధిత వ్యక్తుల గత చరిత్రను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. అవసరమైతే జాతీయ దర్యాప్తు సంస్థల జోక్యం కూడా ఉండాలని సూచించారు. ఈ లేఖ ప్రతిని కేంద్ర హోంశాఖ కార్యదర్శికి కూడా పంపినట్లు ఆయన తెలిపారు.

## ముస్లింల పట్ల ప్రేమ కెసిఆర్,కౌశిక్ రెడ్డి కి ఉంటే సిరిసిల్లలో చైర్మన్ ఎందుకు ఇవ్వలే!?..

### - గత ఐదేళ్ల పాలనలో ఎందుకు ఇవ్వలేదు ఇప్పుడే గుర్తుకు వచ్చిందా!?
### కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండి ఇమ్రాన్.



మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట పట్టణంలో బిఆర్ఎస్, పార్టీ గెలిచి ఎస్ సి (జి) చెర్మన్ కాగా వైస్ చైర్మన్ ముస్లిం సోదరుడికి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పుకుంటున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్మన్గా గాని వైస్ చైర్మన్గా గాని మైనార్టీ వర్గానికి ఎందుకు ఇవ్వలేదని అంటే మీ నాయకుడు అయినా కేటీఆర్, కు మైనర్టీ లా మీద ప్రేమ లేదు అని నువ్వు బహిరంగంగా ఒప్పుకున్నాటే నా అని .. కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ మైనార్టీ నాయకుడు ఎండి ఇమ్రాన్ నిలదీశారు. ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ గెలిచిన హుజురాబాద్ పట్టణ మున్సిపాలిటీలో సీనియర్ మైనార్టీ సోదరులు ఉన్నప్పటికీ ఒక్కరికి కూడా వైస్ చైర్మన్ పదవి ఇవ్వలేదు అని అనే హక్కు ఎమ్మెల్యేకు గాని టిఆర్ఎస్ నాయకులకు గాని లేదన్నారు. ఎందుకంటే గత ఐదేళ్ల మున్సిపల్ పాలనలో కనీసం కో ఆప్షన్ మెంబర్ని కూడా నియమించే సోయిలేని ఎమ్మెల్యే ఇప్పుడు మైనార్టీలపై కాపట ప్రేమ నటించడం ప్రజలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం మైనార్టీలను రాజకీయాలకు వాడుకుంటుందనే దానిలో వాస్తవం లేదన్నారు. మైనార్టీ సోదరులను తగిన విధంగా గుర్తించి అన్ని విధాలుగా ప్రాధాన్యత కల్పిస్తున్నదే కాంగ్రెస్ పార్టీ అన్నది ప్రజలు గమనించాలన్నారు. రాజకీయాల కోసం కులమతాలను వాడుకుని గట్టెక్కేదాకా ఒక మాట ఆ తర్వాత మరో మాట మాట్లాడే కౌశిక్ రెడ్డిని ప్రజలు గమనిస్తున్నారని, ఆయన ఆరోపణలకు ప్రజలే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతారని ఇమ్రాన్ పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com